http://www.agnidharanews.com

# అగ్నిధార

ఆదివారం 27 ఏప్రిల్ 2025

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad






## సీతమ్మసాగర్‌కు కేంద్రం అనుమతిపై మంత్రి రియాక్షన్

- పోలవరం బ్యాక్ వాటర్ విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది
- సీడబ్ల్యూసీకి అన్ని వివరాలు పంపితే అప్పుడు అప్రూవల్ ఇచ్చారు
- ప్రొటెక్షన్ వాల్ కోసం కేంద్రం నిధులు ఇవ్వాలని అడిగామని.. అందుకు కేంద్రం కొంత అనుకూలంగా ఉంది
- కాళేశ్వరం కట్టిన డబ్బు బీఆర్ఎస్ వాళ్ళ జేబులో నుంచి కట్టలేదు
- తెలంగాణ ప్రజల భవిష్యత్ తాకట్టు పెట్టి మరీ కట్టారు

హైదరాబాద్


సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు కేంద్ర జలవనరుల శాఖ అనుమతి ఇచ్చిందని.. ఇది తెలంగాణ ఇరిగేషన్ చరిత్రలో లాండ్ మార్క్ డెవలప్‌మెంట్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఏడాదిన్నర కృషి ఫలించిందన్నారు. ఇరిగేషన్ శాఖలో ఇది ముందడుగని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు చాలా కాలంగా గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. గోదావరి నదీ జలాలలో 68 టీఎంసీలు.. 8 లక్షల ఎకరాలకు ఉపయోగమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో - మిగతా3లో

# కారెనుక.. కారు గట్టి

- గ్రేటర్ జిల్లాల నుంచి భారీగా జన సమీకరణ
- ఒక్కో నియోజకవర్గం నుంచి 5 వేల మంది
- 1,200 బస్సులు సహా 1,500కు పైగా కార్లు సిద్ధం
- సమన్వయం చేస్తున్న పార్టీ ప్రధాన నేతలు

హైదరబాద్

వరంగల్ జిల్లా ఎల్కతుర్తితో ఆదివారం జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు గ్రేటర్ జిల్లాల నుంచి భారీగా జన సమీకరణ చేయాలని పార్టీ నిర్ణయించింది. ఒక్కో నియోజకవర్గం నుంచి కనీసం 5 వేల మందిని తరలించాలని తీర్మానించింది. ఆ మేరకు ఇప్పటికే హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు 1,200 బస్సులు సహా మరో 1,500కుపైగా కార్లను కేటాయించింది. పార్టీ అధిష్టానం ఈ బాధ్యతను మాజీ మంత్రులు మహ్మద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, చామకూర మల్లారెడ్డి, హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌కు అప్పగించింది. ఇప్పటికే వీరంతా ఆయా నియోజకవర్గాల్లోని ముఖ్య నేతలతో సమావేశం ఏర్పాటు చేసి, మున్సిపాలిటీ, కార్పొరేషన్, మండలం, గ్రామ పంచాయతీల వారీగా బస్సులను, కార్లు, ఇతర వాహనాలను కేటాయించారు. 'ఇంటికో జెండా.. ఊరికో బస్సు' చొప్పున కేవలం గ్రేటర్ జిల్లాల - మిగతా3లో






## భారత విమానాలకు గగనతలాన్ని మూసివేసిన పాక్..

- మార్గదర్శకాలు జారీ చేసిన డీజీసీఏ
- డీజీసీఏ విమానయాన సంస్థలు, ప్రయాణికులకు మార్గదర్శకాలు జారీ
- ఈ సమయాల్లో ప్రయాణికులకు అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలి
- సుదీర్ఘ ప్రయాణ సమయానికి అనుగుణంగా ఆయా విమానాల్లో అదనంగా ఆహారం, డింక్స్‌ని అందుబాటులో ఉంచుకోవాలి

## కాళేశ్వరం నాసిరకం ప్రాజెక్ట్

- కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి విసుర్లు
- కాళేశ్వరం కథ త్వరలోనే అందరికీ తెలుస్తుంది
- రీడిజైనింగ్ పేరుతో కాళేశ్వరం చేపట్టి మోసం చేశారు
- తమ్మిడిహట్టి పూర్తయితే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని పక్కన పెట్టారు
- మేడిగడ్డ కుంగిపోవడం చిన్న విషయం అన్నట్లుగా మాట్లాడారు



హైదరాబాద్

ఎన్డీఎస్ఏ రిపోర్టు తాము బయట పెట్టలేదని.. వాళ్లే బయట పెట్టారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ఒక నాసిరకం ప్రాజెక్ట్ అని విమర్శించారు. శనివారం హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వేషన్ సెంటర్‌లో జరుగుతున్న భారత్ సమ్మిట్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ... కాళేశ్వరం తన మానస పుత్రిక అని మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. కాళేశ్వరం కథ త్వరలోనే అందరికీ తెలుస్తుందని అన్నారు. రీడిజైనింగ్ పేరుతో కాళేశ్వరం చేపట్టి మోసం చేశారని ఆరోపించారు. తెలివి ఉన్న - మిగతా3లో

## అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే మా లక్ష్యం

- దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం
- ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశాం
- " రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం
- వరికి మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం




**హైదరాబాద్:** సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశామని - మిగతా3లో



## కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

- 38 మంది మావోయిస్టులు మృతి!
- ఐదో రోజు కూంబింగ్‌లో భాగంగా మావోయిస్టులకు భారీ షాక్
- భద్రతా బలగాల ఆపరేషన్‌లో ఛత్తీస్‌గఢ్‌వైపు భారీ ఎన్‌కౌంటర్
- ఈ ఎన్‌కౌంటర్‌లో 38 మంది మావోయిస్టులు మృతి
- ఐదో రోజులుగా కూంబింగ్ కొనసాగుతోంది
- బలగాలకు దిశానిర్దేశం చేస్తూ గగనతలంలో హెలికాప్టర్లు, డ్రోన్లు చక్కర్లు



## సుప్రీం' మందలింపు.. ఆ వెంటనే చిక్కులు!

- వీర్ సావర్కర్ బ్రిటిష్ సేవకుడని, వారి నుంచి పెన్షన్ కూడా తీసుకున్నారు
- సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయి
- స్వాతంత్ర్య సమరయోధులను ఎగతాళి చేయడం తగదు
- మళ్లీ ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది

# రాజకీయాల్లోకి కొత్త జనరేషన్ రావాలి

- పాతతరం రాజకీయం ఓ రకంగా అంతరించిపోయింది
- ప్రతిపక్షాలను అణచివేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి
- విద్యా, వైద్యం తదితర అంశాలపై నూతన పాలసీలను రూపొందించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యా
- దేశ పరిస్థితులను అర్థం చేసుకోవడానికి నా పాదయాత్ర ఎంతగానో ఉపయోగపడింది



హైదరాబాద్

ప్రజాస్వామ్య రాజకీయాలు ప్రపంచవ్యాప్తంగా మారిపోయాయని.. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. హెచ్ఐసీసీలో కొనసాగుతున్న భారత్ సమ్మిట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పుడంతా మోడ్రన్ రాజకీయమేనని.. ఆధునిక సోషల్ మీడియాతో అంతా మారిపో యిందంటూ చెప్పుకొచ్చారు. నిన్ననే ఇక్కడకు రావాల్సిన ఉన్నా.. కశ్మీర్‌కు వెళ్లడంతో రాలేకపోయాయన్నారు. పాతతరం రాజకీయం ఓ రకంగా అంతరించిపోయిందని.. ప్రతిపక్షాలను అణచివేసే కార్యక్రమాలు జరుగుతున్నాయని రాహుల్ విమర్శలు గుప్పించారు. భారత్ జోడో యాత్రలో 4 వేల కిలోమీటర్లు - మిగతా3లో

# రాజకీయ వ్యూహాత్మక చర్యలు

**శ్రీనగర్ :** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 25 భారతీయులు, ఒక నేపాలీ పౌరుడు మరణించారు. ఇది గత రెండు దశాబ్దాలలో భారత్‌లో పౌరులపై జరిగిన అత్యంత ఘోరమైన దాడుల్లో ఒకటిగా నిలిచింది. ఈ దాడి కాశ్మీర్‌లోని బైసరాన్ మేడో వద్ద జరిగింది. దీనిని 'మినీ స్విట్జర్లాండ్' అని పిలుస్తారు. ఈ ఘటనకు ప్రతిస్పందనగా, భారత్ పాకిస్థాన్‌పై దౌత్యపరమైన ఒత్తిడిని తీవ్రతరం చేసింది, సింధూ జలాల ఒప్పందంను నిలిపివేసింది, అట్టారీ?వాఘా సరిహద్దును మూసివేసింది. పాకిస్థాన్ దౌత్యవేత్తలను బహిష్కరించింది. అయినప్పటికీ, దేశవ్యాప్తంగా ప్రజలు ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, భారత్ ఎదుట ఉన్న సైనిక ఎంపికలు రాజకీయ, వ్యూహాత్మక చర్చలకు కేంద్రబిందువుగా మారాయి. భారత వాయుసేన రఫేల్, మిరాజ్ 2000 వంటి అత్యాధునిక ఫైటర్ జెట్లను ఉపయోగించి, పాకిస్థాన్‌లోని కీలక సైనిక కేంద్రాలు లేదా ఉగ్రవాద స్థావరాలపై కచ్చితమైన దాడులు చేయడం ఒక ఎంపికగా ఉంది. 2019 బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్‌ల తర్వాత సేకరించిన అనుభవాలను ఉపయోగించి, ఈ జెట్లు ప్రత్యర్థి రక్షణ వ్యవస్థలను ఛేదించే సామర్థ్యం కలిగి ఉన్నాయి. అయితే, ఇటువంటి దాడులు అంతర్జాతీయ ఒత్తిడిని తెచ్చిపెట్టవచ్చు. ముఖ్యంగా యునైటెడ్ నేషన్స్ లేదా ఇతర ప్రముఖ దేశాల నుంచి . ఈ ఎంపిక అమలు చేయాలంటే, భారత్ దౌత్యపరమైన ఒత్తిడిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. దాడులు కచ్చితమైన ఇంటెలిజెన్స్‌పై ఆధారపడి ఉండాలి. పాకిస్థాన్ ఇటీవల సిమ్లా ఒప్పందంను నిలిపివేస్తామని బెదిరించడంతో, నియంత్రణ రేఖ యొక్క పవిత్రతను ప్రశ్నార్థకం చేసింది. ఇది భారత్‌కు ఎల్‌ఓసి దాటి ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసే అవకాశాన్ని అందిస్తుంది. ఇటీవలి ఎల్‌ఓసి వద్ద పాకిస్థాన్ జరిపిన సీజ్‌ఫైర్ ఉల్లంఘనలు భారత్‌కు ఈ చర్యలకు నైతిక, వ్యూహాత్మక కారణాన్ని అందిస్తాయి. అయితే, కాశ్మీర్ కఠినమైన భౌగోళిక పరిస్థితులు, పాకిస్థాన్ దళాల బలమైన స్థానాలు, మరియు సుదీర్ఘ ఆపరేషన్ సమయం ఈ ఎంపికను సవాలుగా మార్చవచ్చు. ఈ కార్యకలాపాలు సమర్థవంతంగా అమలు చేయాలంటే, అధిక స్థాయి సమన్వయం మరియు రియల్?టైమ్ ఇంటెలిజెన్స్ అవసరం. 2016 సర్జికల్ స్ట్రైక్స్ విజయవంతమైన నేపథ్యంలో, భారత్ పాకిస్థాన్‌లోని పెద్ద ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకొని మరోసారి సర్జికల్ స్ట్రైక్స్ చేపట్టవచ్చు. అయితే, పహల్గాం దాడి తర్వాత పాకిస్థాన్ అప్రమత్తంగా ఉండటం వల్ల ఈ దాడులు ఊహించని ప్రభావాన్ని సృష్టించకపోవచ్చు. విజయవంతమైన సర్జికల్ స్ట్రైక్స్‌కు రియల్?టైమ్ ఇంటెలిజెన్స్, శక్తివంతమైన స్పెషల్ ఫోర్సెస్, కచ్చితమైన ప్లానింగ్ అవసరం.



ఈ ఎంపిక తక్కువ స్థాయి ఉద్రిక్తతలను సృష్టిస్తుంది. కానీ భారీ ఫలితాలను హామీ ఇవ్వదు, ముఖ్యంగా పాకిస్థాన్ రక్షణ వ్యవస్థలు హై అలర్ట్‌లో ఉన్నప్పుడు. ఎల్‌ఓసి సమీపంలో ఉన్న పాకిస్థాన్ ఔట్‌పోస్ట్‌లు, సరఫరా మార్గాలు, లేదా ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకొని శతఘ్నులు, స్నైపర్ గన్స్, భారీ మోర్టార్‌లతో దాడులు చేయడం మరో ఎంపిక. ఈ దాడులు తక్కువ ఉద్రిక్తతలను సష్టిస్తాయి మరియు అంతర్జాతీయ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఈ విధానం శత్రు యొక్క సామర్థ్యాలను క్రమంగా బలహీనపరచడంలో సహాయపడు తుంది. కానీ భారీ సైనిక దాడుల వలె గణనీయమైన ఫలితాలను ఇవ్వకపోవచ్చు. ఈ ఎంపిక అమలు సరిహద్దు వెంబడి ఉన్న భారత సైన్యం ఖచ్చితత్వం, సాంకేతిక సామర్థ్యాలపై ఆధారపడుతుంది. సైనిక చర్యలు తీసుకోవడం వల్ల అంతర్జాతీయ సమాజం నుంచి, ముఖ్యంగా ఐక్యరాష్ట్రాలు, చైనా, లేదా ఐరోపా దేశాల నుంచి ఒత్తిడి రావచ్చు. పాకిస్థాన్ ఇప్పటికే సింధూ జలాల ఒప్పందం నిలిపివేతను 'యుద్ధ చర్య'గా పేర్కొంది. ఈ ఒప్పందాన్ని పాకిస్థాన్‌కు జీవనాడిగా భావిస్తోంది, ఎందుకంటే ఇది 240 మిలియన్ల పాకిస్థానీయుల నీటి అవసరాలను తీరుస్తుంది. అదనంగా, పాకిస్థాన్ తమ వైపు నుంచి సిమ్లా ఒప్పందం సహా అన్ని ద్వైపాక్షిక ఒప్పందాలను నిలిపివేస్తామని బెదిరించింది, ఇది భారత్‌కు సైనిక చర్యలకు మరింత నైతిక కారణాన్ని అందిస్తుంది. అయితే, భారత్ ఈ చర్యలను అమలు చేయాలంటే, దౌత్యపరమైన సమతుల్యతను కాపాడుకోవడం, అంతర్జాతీయ మద్దతును సమీకరించడం కీలకం. ఉదాహరణకు, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ ఈ దాడిని ఖండిస్తూ భారత్‌కు సంఘీభావం తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ దాడికి సంబంధించి "ప్రతి ఉగ్రవాదిని, వారి మద్దతుదా రులను గుర్తించి, ఊహించని విధంగా శిక్షిస్తామని" ప్రతిజ్ఞ చేసింది. అయితే, సైనిక చర్యలపై ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరిస్తోంది, ఎందుకంటే ఏదైనా తప్పిదం ద్వైపాక్షిక ఉద్రిక్తతలను యుద్ధ స్థాయికి తీసుకెళ్లవచ్చు. ఏప్రిల్ 25న హోం మినిస్టర్ అమిత్ షా నివాసంలో సింధూ జలాల ఒప్పందం సస్పెన్షన్‌పై జరిగిన సమావేశం, ఈ చర్యల యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యతను సూచిస్తుంది. అదనంగా, సరిహద్దులో భారత సైన్యం హై అలర్ట్‌లో ఉంది, మరియు సైన్యం అధిపతి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు, ఇది సైనిక సన్నాహాలను సూచిస్తుందిపహల్గాం దాడి భారత్?పాకిస్థాన్ సంబంధాలను 2019 పుల్వామా దాడి తర్వాత స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు ద్వైపాక్షిక సంబంధాలు దాదాపు శూన్య స్థాయికి చేరుకున్నాయి. సైనిక చర్యలు తీసుకుంటే, అవి భారత్ యొక్క జాతీయ భద్రతా లక్ష్యాలను బలపరచవచ్చు కానీ ఆర్థిక, రాజకీయ ఖర్చులను కలిగిస్తాయి. దౌత్యపరమైన చర్యలు, సింధూ జలాల ఒప్పందం సస్పెన్షన్ వంటివి, పాకిస్థాన్‌పై దీర్ఘకాలిక ఒత్తిడిని సృష్టిస్తాయి, కానీ సైనిక చర్యలు తక్షణ ఫలితాలను అందించవచ్చు. భారత్ యొక్క తదుపరి చర్యలు దేశీయ ఒత్తిడి, అంతర్జాతీయ రాజకీయాలు, వ్యూహాత్మక లక్ష్యాల సమతుల్యతపై ఆధారపడి

# మద్యం స్మగ్లర్‌ను విడిపించేందుకు.. పోలీస్ స్టేషన్‌ను ముట్టడించిన గ్రామస్తులు

**పాట్నా:** పోలీస్ కస్టడీలో ఉన్న మద్యం స్మగ్లర్‌ను విడిపించేందుకు గ్రామస్తులు ప్రయత్నించారు. మూకుమ్మడిగా పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. పోలీసులతో ఘర్షణపడ్డారు. ఈ దాడిలో నలుగురు పోలీసులతో సహా 12 మంది గాయపడ్డారు. బీహార్‌లోని కతిహార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. రాయ్‌పూర్ గ్రామానికి చెందిన మద్యం స్మగ్లర్ సూరజ్ కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ధన్‌ఖోరా పోలీస్ స్టేషన్‌కు అతడ్ని తరలించారు. కాగా, పోలీస్ కస్టడీలో ఉన్న మద్యం స్మగ్లర్ సూరజ్ కుమార్‌ను విడిపించేందుకు గ్రామస్తులు ప్రయత్నించారు. శనివారం సుమారు వంద మంది పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. అతడ్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు, గ్రామస్తుల మధ్య ఘర్షణ జరిగింది. దీంతో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. ఈ ఘర్షణలో నలుగురు పోలీసులతో సహా 12 మంది గాయపడ్డారు. మరోవైపు ఈ సంఘటన నేపథ్యంలో భారీగా పోలీసులను మోహరించారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉన్నదని జిల్లా ఎస్పీ తెలిపారు. మద్యం వ్యాపారి సూరజ్ కుమార్ పోలీస్ కస్టడీలోనే ఉన్నాడని చెప్పారు. అతడ్ని విడిపించేందుకు పోలీసులతో ఘర్షణకు పాల్పడిన వారిని గుర్తించి అరెస్ట్



చేస్తామని అన్నారు. మద్యం నిషేధాన్ని పక్కగా అమలు చేస్తామని వెల్లడించారు.

# తీవ్రవాదులను ఓడిద్దాం... దేశాన్ని గెలిపిద్దాం!

కేవలం పహల్‌గామ్‌లోనే కాదు, కేవలం పాకిస్తాన్‌లోనే కాదు, దేశమంతా ఉన్నారు. అవకాశవాద, అవినీతిలో నిండిన ప్రజా, సివిల్ అధికారుల వల్లనే టెర్రరిస్టులు బతుకుతున్నారు, టెర్రరిజం బతుకుతున్నది. టెర్రరిస్టు డబ్బుతో ఆ దేశం, ఈ దేశం అనికాదు, ప్రతి బిజినెస్‌లో పెద్దలు, నేతలు బతుకుతున్నారు. సిగ్గు సిగ్గు! రాబోయే పదేళ్లదాకా, లేదా వందేళ్లదాకా తీవ్రవాదం ఉంటుంది, ఉంచుతారు. వ్యాపారం కోసం, రాజకీయం కోసం! అధికారం కోసం, ఎన్నికల కోసం! అంతర్జాతీయంగా అన్నీ అమ్ముకోవడాలే గాని, జాతీయతా భావనే లేదు. నాయకులకే కాదు, సగం మంది ప్రజలకు కూడా సిగ్గుపడవలసిన 'దుర్మార్గం' ఎక్కువగా ఉంది. గుడికి దర్శనానికి వెళుతున్నాం. ప్రసాదాలను, నిజాలను నమ్ముకోకుండా, ఖనిజాలు అమ్ముకుంటున్నాం. ఆ ఖనిజం కోసం అడవులు నరికేస్తున్నాం. 'సత్యమేవ జయతే' అని మన జాతీయ నినాదం. 150 కోట్ల జనాల్లో ఎంతమంది నిజం చెబుతున్నారు? 'రామ్ నామ్ సత్య్ హై' అనేది మనదేశంలో చిత్తశుద్ధితో వినేవారున్నారా? రామ్ పేరుతో రాజకీయాలు, మతం పేరుతో అధికారాలతో ఆడు కుంటూ, పై పెదవుల కొస నుంచే 'జై శ్రీరామ్' అంటున్నాం. రామరాజ్యం రావడం లేదు. భక్తి లేదు, భయం లేదు. గర్భగుడులలో ఒక్కొక్క స్తంభానికి బంగారపు తాపడాలకు డబ్బిస్తాం కానీ పేదవాడికి తిండిచ్చేవాడు లేదు. అమెరికాలో అద్భుత ఆకాశాలను తాకే రెండు భవనాలను విమానాల్లో కూల్చిన దుర్మార్గం ద్వారా వందలాది జీవనాలు ధ్వంసమయ్యాయి(2001 సెప్టెంబర్ 11). నిన్న పహల్‌గామ్‌లో 26 మంది ప్రాణాలు తీసిన నేరం చిన్నదేం కాదు. వెంటాడి వేటాడి ఒక్కొక్కణ్ణి పట్టుకు శిక్ష వేస్తాం అంటున్న ప్రభుత్వానికి వందలాది వందనాలు. అమెరికా చేసిందేమిటి? మాటలు కాదు. తూటాలు కాదు. రాజకీయం కాదు. ఎక్కడున్నా సరే వేటాడి పట్టుకుని అమెరికాను కాపాడుకోవడానికి చూపిన కమిట్‌మెంట్ మనకు ఆదర్శం కావాలి. కమిట్‌మెంట్ అంటే కట్టుబాటు, దీక్ష. అకుంఠిత దీక్ష కావాలి. అది ఉందా? ఒక్కో మరణానికి కన్నీటి బిందువునైనా ఇచ్చుకున్నామా? క్రికెట్ మైదానంలో ఓ రెండు క్షణాలు నిలబడితే చాలా? కోట్ల కోట్ల వ్యాపారం కోసం, ప్రచారం కోసం మౌనమే సరిపోతుందా? ఒక్కో ప్రాణానికి, ఒక్కో సైనికుడి జీవనానికి డబ్బు ఇచ్చే దమ్ముందా? రాజ్యాంగాన్ని మార్చుకున్నారు. జమ్మూ కశ్మీర్ రాష్ట్రాన్ని కేంద్రపాలితం చేశారు. అంటే జరిగినదానికి రాష్ట్ర



బాధ్యత లేదు, కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత. టూరిస్టులయిన మామూలు మనుషుల్ని టెర్రరిస్టులకు బలిచేసిన ప్రభుత్వానికి బాధ్యత లేదా? పాకిస్తాన్, బంగ్లాదేశ్‌తో పాటు, మరికొన్ని భూభాగాలతో అఖండ భారత్ అనే నినాదాలు చేసే పెద్దలు... పక్కనున్న టెర్రరిస్టులు, మన నేల మీద మన వారిని చంపేస్తుంటే ఏం చేస్తున్నట్టు? పదేళ్ల ముందు దద్దమ్మలని పాత పాలకులను తిట్టి పోశాం. యూపీఏ చెత్త పరిపాలన వల్ల తీవ్రవాదులు జనాన్ని చంపేస్తున్నారన్నారు. మరి ఇప్పుడు 2025 దాకా ఏం చేస్తున్నట్టు? ఇప్పుడు మనకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి మహానాయకుడు అవసరం. ప్రతి సైనికుడిని ఒక శక్తిగా మార్చి, తుపాకీలు ఎక్కుపెట్టినట్టే మహా ధైర్యంగా, రాజకీయ నాయకులను కూడా ప్రశ్నించి, నిజం చెప్పి, వ్యూహం నేర్పి భారత దేశాన్ని గెలిపించిన (1971 ఇండో%-%పాక్ యుద్ధం) ఫీల్డ్ మార్షల్ మానెక్‌శా వంటి సైన్యాధిపతులు మనకు అవసరం. ఆ విధంగా మన దేశాన్ని గెలిపిద్దాం. తీవ్రవాదులను మట్టి కరిపిద్దాం. చెత్త రాజకీయాలు కాదు, మన కైలాస హిమాలయాలున్న మన కశ్మీర్‌ను గెలిపిద్దాం. మన రాజ్యాన్ని, రాజ్యాంగాన్ని, రాజనీతిని నిలబెడదాం.

## భారత విమానాలకు గగనతలాన్ని మూసివేసిన పాక్

భారత్‌కు చెందిన విమానాలకు గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. పెహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాక్ విషయంలో భారత్ కఠిన నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో దాయాది దేశం సైతం విమానాలకు గగనతలాన్ని మూసివేస్తూ నిర్ణయం తీసుకుంది. దాంతో విమానయాన రంగంతో పాటు ఉత్తర భారతం నుంచి పశ్చిమ దేశాలకు వెళ్లే విమాన సర్వీసులపై



తీవ్ర ప్రభావం పడుతున్నది. ప్రయాణ దూరం, సమయం పెరుగనున్న నేపథ్యంలో డీజీసీఏ విమానయాన సంస్థలు, ప్రయాణికులకు మార్గదర్శకాలు జారీ చేసింది. పాక్ గగనతలం అందుబాటులో లేకపోవడంతో విమానాలను ప్రత్యామ్నాయ, సుదీర్ఘ మార్గాల్లో ప్రయాణించాల్సి ఉంటుందని.. దాంతో ప్రయాణ సమయం పెరుగుతుందని.. ఇంధనం నింపుకునేందుకు, సిబ్బందిని సైతం మార్చేందుకు టెక్నికల్ స్టాప్ తీసుకోవాల్సిన అవసరం ఏర్పడవచ్చని హెచ్చరించింది. ఈ సమయాల్లో ప్రయాణికులకు అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని.. సుదీర్ఘ ప్రయాణ సమయానికి అనుగుణంగా ఆయా విమానాల్లో అదనంగా ఆహారం, డింక్స్‌ని అందుబాటులో ఉంచుకోవాలని చెప్పింది. అత్యవసర వైద్య సదుపాయాలు ఉండేలా చూసుకోవడంతో పాటు సిబ్బంది అప్రమత్తతపై దృష్టి పెట్టాలని చెప్పింది. అయితే, ఢిల్లీ, అమృత్‌నగర్ తదితర ఉత్తరాది నగరాల నుంచి యూఏఈ, యూరప్, యూకే, ఉత్తర అమెరికాకు వెళ్లే ఎయిర్ ఇండియా, ఇండిగో, స్పైస్‌జెట్ విమానాలపై ఈ ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఆయా విమానాలు ఇకపై ముంబయి, అహ్మదాబాద్ మీదుగా అరేబియా సముద్రం మీద నుంచి మస్కట్ వైపు మళ్లాల్సి ఉంటుంది. ఈ మార్గంలో ఎదురుగాలులు వీస్తాయని.. దాంతో ప్రయాణ సమయంలో మరింత పెరుగుతుందని పైలెట్లు పేర్కొంటున్నారు. తద్వారా ఎయిర్‌లైన్ కంపెనీలకు నిర్వహణ ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. అదనంగా ఇంధనం, అదనపు ల్యాండింగ్ ఛార్జీలు, సిబ్బంది ఖర్చుతులు సైతం ఎక్కువగా కానున్నాయి. సుదూర ప్రాంతాలకు సర్వీసులు నడిపే ఎయిర్ ఇండియాపై అదనంగా భారం పడే అవకాశాలున్నాయి. ప్రయాణ సమయం, దూరం పెరిగిన నేపథ్యంలో పలు అంతర్జాతీయ సర్వీసులను ఇండిగో తాత్కాలికంగా నిలిపివేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ అదనపు చార్జీల భారం ప్రయాణికులపై పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. కొత్తగా బుక్ చేసే టికెట్లపై 30 నుంచి 40శాతం వరకు ధరలు పెంచే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు.

## కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

**ములుగు:** తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టల్లో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా భద్రతా బలగాలు ఆపరేషన్ కొనసాగుతోంది. ఐదో రోజు కూంబింగ్‌లో భాగంగా మావోయిస్టులకు భారీ షాక్ తగిలింది. భద్రతా బలగాల ఆపరేషన్‌లో ఛత్తీస్‌గఢ్‌వైపు భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ



ఎన్‌కౌంటర్‌లో 38 మంది మావోయిస్టులు మృతిచెం దినట్టు తెలుస్తోంది. వివరాల ప్రకారం.. కర్రెగుట్టల్లో భద్రతా బలగాలు దూసుకెళ్తున్నాయి. ఐదో రోజులుగా కూంబింగ్ కొనసాగుతోంది. బలగాలకు దిశానిర్దేశం చేస్తూ గగనతలంలో హెలికాప్టర్లు, డ్రోన్లు చక్కర్లు కొడుతున్నాయి. ఈ క్రమంలో శనివారం దాడుల్లో భాగంగా 38 మంది మావోయిస్టులు మృతిచెందినట్టు సమాచారం. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా.. శుక్రవారం తుపాకులు, బాంబుల శబ్దాలు మారుమోగాయి. ఉదయం ఏడు గంటల నుంచే నాలుగు వైమానిక దళ హెలికాప్టర్లు చక్కర్లు కొట్టినట్టు స్థానికులు చెబుతున్నారు. గత రాత్రి 10 గంటల వరకు భారీ కాల్పులు, బాంబు పేలుళ్ల శబ్దాలు వినిపించాయని అన్నారు. దీంతో, సమీప గ్రామాల ప్రజల్లో ఆందోళన చెందుతున్నారు. మరోవైపు.. కూంబింగ్‌లో నిమగ్నమైన జవాన్లు ఎండల బారినపడుతున్నారు. నాలుగు రోజులుగా అడవుల్లోనే మకాం వేయడంతో ఇప్పటికే 15 మంది అస్వస్థతకు గురికాగా, శుక్రవారం మరో ఐదుగురిని హెలికాప్టర్‌లో వెంకటాపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ముగ్గురిని మెరుగైన చికిత్సకు భద్రాచలం తరలించారు. ఆపరేషన్ కర్రెగుట్టల గాలింపుతో అభయారణ్యం పరిసర గ్రామాల్లో జవాన్లు ఆంక్షలను విధించడం చర్చనీయాంశంగా మారింది. సమీప వ్యవసాయ క్షేత్రాలు, నీటి నిల్వ ప్రాంతాలకు వెళ్లినా హెచ్చరిస్తున్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు. ఇక, తెలంగాణ, చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో కొనసాగుతున్న కర్రెగుట్ట ఆపరేషన్ ను వెంటనే ఆపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మావోయిస్టులు లేఖ రాశారు. తక్షణమే ఆ ఆపరేషన్ ఆపి శాంతి చర్చలకు ముందుకు రావాలని మావోయిస్టులు విజ?ప్తి చేశారు. మావోయిస్టు బస్తర్ ఇంచార్జి రూపేష్ పేరిట ఒక ప్రెస్ నోట్ విడుదల చేశారు. తెలంగాణ సరిహద్దుల్లో కొనసాగుతున్న సైనిక ఆపరేషన్ ను వెంటనే ఆపాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు. గత కొంతకాలం నుంచి మావోయిస్టుల, కేంద్ర ప్రభుత్వం మధ్య శాంతి చర్చలు జరగాలనే డిమాండ్ వినిపిస్తోంది. దీనికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి మావోయిస్టులో శాంతి చర్చలు జరపాలని ఏఐటీయూసీ కోరుతోంది. దీనిలో భాగంగా ఈనెల రెండో వారంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం, మావోయిస్టులు శాంతి చర్చలు జరుపుకోవాలని భేషరతుగా ఎదురు కాల్పులు విరమించుకోవాలని సూచించారు. అయితే తాజాగా మావోయిస్టులు.. ఈ మేరకు లేఖ రాశారు. తమతో శాంతి చర్చలు జరపడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలన్నారు.

## సుప్రీం' మందలింపు.. ఆ వెంటనే చిక్కులు!

**ముంబై/న్యూఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చిక్కుల్లో పడ్డారు. పరువు నష్టం కేసులో తమ ఎదుట విచారణకు హాజరు కావాలంటూ పుణే కోర్టు ఆయనకు సమన్లు జారీ చేసింది. స్వాతంత్ర సమరయోధుడు వీరసావర్కర్‌ను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణం. ఏఎన్‌ఐ కథనం ప్రకారం.. 2023 మార్చి 5వ తేదీన లండన్ పర్యటనలో రాహుల్ గాంధీ వీరసావర్కర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. అయితే ఆ వ్యాఖ్యలకు గానూ రాహుల్‌పై సావర్కర్ దగ్గరి బంధువు పుణే కోర్టులో పరువు నష్టం దావా వేశారు. విచారణ జరిపిన కోర్టు.. మే 9వ తేదీన తమ ఎదుట హాజరు కావాల్సిందిగా రాహుల్‌కు సమన్లు జారీ చేసింది. మరోవైపు.. సావర్కర్‌పై మరో సందర్భంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలనుగానూ కేసు నమోదు అయ్యింది. అయితే.. తాజాగా ఆ కామెంట్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. 2022లో.. భారత్ జోడో యాత్ర సందర్భంగా మహారాష్ట్ర అకోల్‌లో రాహుల్ మాట్లాడుతూ.. వీర్ సావర్కర్ బ్రిటిష్ సేవకుడని, వారి నుంచి పెన్షన్ కూడా తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. నృపేంద్ర పాండే అనే వ్యక్తి యూపీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని అందులో పేర్కొన్నారు. అయితే, దీనిపై అనేకసార్లు విచారణకు గైర్హాజరవుతున్న నేపథ్యంలో ఉత్తర్‌ప్రదేశ్‌లోని న్యాయస్థానం రాహుల్‌కు రూ.200 జరిమానా కూడా విధించింది. అయితే.. ఈ కేసులో తనకు జారీ చేసిన సమన్లను అలహాబాద్ హైకోర్టు రద్దు చేయడానికి నిరాకరించింది. దీంతో ఆయన సుప్రీంకోర్టులో సవాలు చేశారు. తాజాగా.. విచారణ జరిపిన సుప్రీం కోర్టు రాహుల్‌ను గట్టిగానే మందలించింది. వీర్ సావర్కర్‌కు మహారాష్ట్ర ప్రజలు ఎంతో గౌరవం ఇస్తారని పేర్కొన్న జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం.. మరోసారి ఇటువంటి వ్యాఖ్యలు చేయొద్దని మందలించింది. స్వాతంత్ర్య సమరయోధులను ఎగతాళి చేయడం తగదని.. మళ్లీ ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. దేశం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులపై ఎవరూ ఇటువంటి వ్యాఖ్యలు చేయడానికి అనుమతించమని పేర్కొంది. ఇకనుంచి వాళ్లను అపహాస్యం చేస్తే ఇకపై కోర్టు సుమోటోగా విచారణ చేపడుతుందని తెలిపింది. అదే సమయంలో.. రాహుల్‌పై దాఖలైన కేసులో ఆయనపై

## నలుగురు పాకిస్తానీలకు పోలీసులు నోటీసులు.. కారణం ఇదే..

**హైదరాబాద్:** తెలంగాణలో నివాసం ఉంటున్న పాకిస్తానీలకు పోలీసులు నోటీసులు ఇస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో ఉంటున్న నలుగురు పాకిస్తానీలకు పోలీసులు నోటీసులు అందజేశారు. రేపటిలోగా హైదరాబాద్‌ను విడిచి వెళ్లాలని నోటీసుల్లో పేర్కొన్నారు. వివరాల ప్రకారం.. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ మూడు కమిషనరేట్లలో కలిపి 213 మంది పాకిస్తానీలు నివాసం ఉంటున్నారు. వీరిలో నలుగురు షార్ట్ టర్మ్ వీసా మినహాయిస్తే మిగతా అందరికీ లాంగ్ టర్మ్ వీసాలు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో సదరు నలుగురు వ్యక్తులు రేపటి లోగా హైదరాబాద్ విడిచి వెళ్లాలని పోలీసులు నోటీసులు ఇచ్చారు.

## అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే మా లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. " రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం. వరికి మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. పట్టభద్రులు సర్టిఫికెట్ తీసుకుంటున్నారు. కానీ ఉద్యోగాలు లేవు. యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చాం. ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసు" రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌కు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతల, విదేశీ ప్రతినిధులు హాజయ్యారు. వివిధ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. బహుళత్వం- వైవిధ్యం, పోలరైజేషన్‌ను అధిగమించడం, వేగవంతమైన న్యాయం, అనిశ్చితికాలంలో ఆర్థిక న్యాయం, ప్రపంచ శాంతి, న్యాయంపై చర్చలు జరుగుతున్నాయి.

# కారెనుక.. కారు గట్టి..

-మొదటిపేజీ తరువాయి

నుంచే లక్ష మందిని తరలించాలని నిర్ణయించారు.

**పురుషులనే ఎక్కువగా తరలించాలని..**

భగ్గున మండుతున్న ఎండల నేపథ్యంలో మహిళలు వడదెబ్బతో అస్వస్థతకు గురయ్యే ప్రమాదం ఉన్న నేపథ్యంలో పురుషులనే ఎక్కువగా తరలించాలని భావిస్తున్నారు. ఆ మేరకు కార్యకర్తలను, అభిమానులను సన్నద్ధం చేస్తున్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు పార్టీ కార్యాలయం, క్యాంపు ఆఫీసుల నుంచి ర్యాలీగా బయలుదేరనున్నారు. ఎవరికీ వారు ఆయా సమీప మార్గాల నుంచి ఔటర్ మీదుగా ఘట్‌కేసర్ జంక్షన్‌కు చేరుకోనున్నారు. అటు నుంచి భారీ ర్యాలీగా వరంగల్ బయలుదేరనున్నారు. సభకు వచ్చే ముఖ్య నాయకులు, కార్యకర్తలకు మంచినీరు, భోజన వసతి కల్పించనున్నారు. ఆర్టీసీ, ప్రైవేటు టూరిస్ట్ బస్సులతో పాటు మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిలకు సంబంధించిన ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీల బస్సులను ఇందుకు కేటాయించారు.

**25 ఏళ్లు.. అనేక ఆటుపోట్లు**

1969 తెలంగాణ తొలి దశ ఉద్యమం తర్వాత నీళ్లు, నిధులు, నియామకాలే ప్రధాన ఎజెండాగా 2001 ఏప్రిల్ 27న జలదృశ్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) ఏర్పడింది. కేసీఆర్ సహా ఆచార్య జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, ఆలే నరేంద్ర, గాదె ఇన్నయ్య తదితరులు మలిదశ తెలంగాణ ఉద్యమానికి అంకురార్పణ చేశారు. ఆ తర్వాత 2003 ఏప్రిల్ 27న సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్ వేదికగా 'తెలంగాణ గర్జన' పేరుతో ద్వితీయ వార్షికోత్సవ సభను నిర్వహించారు. 2001 నుంచి 2014 వరకు టీఆర్ఎస్ (ఇప్పుడు బీఆర్ఎస్) అనేక ఒడిదొడుకులను ఎదుర్కొంది.

అప్పటి వరకు ఒక్క సికింద్రాబాద్ (పద్మారావు గౌడ్) మినహా గ్రేటర్‌లో ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. ఆ సమయంలో తీవ్రమైన నిర్బంధాన్ని ఎదుర్కొంది. 2009 నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష, ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థుల పోరు గర్జనతో చివరకు కేంద్రం దిగొచ్చింది. డిసెంబర్ 9న ప్రత్యేక తెలంగాణ ప్రకటన చేసింది. కొందరి అభ్యంతరాలతో డిసెంబర్ 23న కేంద్రం మళ్లీ వెనక్కి తగ్గింది. 2011 మార్చి 10న ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన మిలియన్ మార్చ్, ఆ తర్వాత సకల జనుల సమ్మె, ఉద్యోగుల సహాయ నిరాకరణ వంటి వరుస ఆందోళనలతో చివరకు కేంద్రం దిగొచ్చింది. 2014 ఫిబ్రవరిలో తెలంగాణ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొంది, జూన్ 2న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. అప్పటివరకు గ్రేటర్ జిల్లాల్లో పార్టీకి పెద్దగా బలం లేదు. 2014 అసెంబ్లీ ఎన్నికల తర్వాత టీడీపీ, కాంగ్రెస్ నుంచి భారీగా పార్టీలోకి వలసలు పెరిగాయి. మెజారిటీ ఎమ్మెల్యే సీట్లు సహా గ్రేటర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. 2018 నాటికి పార్టీ మరింత బలపడింది. పదేళ్లు అధికారంలో ఉంది. గ్రేటర్‌లో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. 2024 ఎన్నికల్లో ఎల్బీనగర్, మహేశ్వరం, సనత్‌నగర్, జూబ్లీహిల్స్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, చేవెళ్ల, మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, కూకట్‌పల్లి నియోజకవర్గాల్లో గెలుపొందింది. రూరల్ జిల్లాలతో పోలిస్తే.. గ్రేటర్ జిల్లాల్లోనే పార్టీకి అత్యధిక సీట్లు వచ్చాయి. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలవడం, కాంగ్రెస్ అధికారంలోకి రావడం, రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నియోజకవర్గం అభివృద్ధి, భారీగా నిధుల కేటాయింపుల పేరుతో రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, చేవెళ్ల ఎమ్మెల్యేలు కారు దిగి హస్తం గూటికి చేరుకున్నారు. ముఖ్య నేతలు పార్టీ మారినా.. కేడర్ మాత్రం కేసీఆర్ నాయకత్వాన్నే నమ్ముకుని పని చేస్తోంది.

# టార్గెట్ స్లీపర్ సెల్స్

**హైదరాబాద్ :** 2025 ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా, అనేక మంది గాయపడ్డారు. పుల్వామా 2019 తర్వాత జరిగిన అత్యంత దారుణమైన దాడుల్లో ఇది ఒకటి. ఈ దాడి తర్వాత, కర్ణాటక సర్కార్ అప్రమత్తమైంది. ముఖ్యంగా బెంగళూరులో భద్రతను పటిష్టం చేసుకునేందుకు వేగంగా చర్యలు చేపట్టింది.పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్తాన్ పౌరులకు అన్ని వీసాలు రద్దు చేసింది కేంద్రం. పాక్ పౌరులు దేశం విడిచి వెళ్లాలని ఆదేశాలు జారీచేశారు. మెడికల్ వీసాలకు మాత్రం ఏప్రిల్ 29 వరకు అనుమతి ఇచ్చారు. భారత పౌరులు పాకిస్తాన్ వెళ్లరాదని కేంద్రం సూచించింది. మరోవైపు కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి, పాకిస్థానీయులను వెంటనే పంపించాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే పాకిస్తాన్ నుండి అక్రమ వలసదారులను, స్లీపర్ సెల్స్‌ను వెతికే పనిలో పడ్డారు కర్ణాటక పోలీసులు.సార్క్ వీసా మినహాయింపు పథకం కింద పాకిస్తానీ జాతీయులు భారతదేశంలోకి ప్రవేశించకుండా నిషేధించాలన్న కేంద్రం ఆదేశాలను అనుసరించి, చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని వారిని గుర్తించి బహిష్కరించడంలో కర్ణాటక ప్రభుత్వం అన్ని విధాలుగా జాగ్రత్త తీసుకుంటుందని కర్ణాటక హోం మంత్రి జి. పరమేశ్వర స్పష్టం చేశారు. అక్రమ నివాసితులపై ఉచ్చు బిగించడంతోపాటు.. సరైన డాక్యుమెంటేషన్ లేని పాకిస్తాన్ వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని పరమేశ్వర తెలిపారు. "కేంద్ర నిఘా సంస్థలతో కలిసి పనిచేస్తున్నామని, కర్ణాటకలో, ముఖ్యంగా బెంగళూరులో చట్టవిరుద్ధంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులను గుర్తించి, అదుపులోకి తీసుకుని, బహిష్కరణ కోసం వారిని హైకమిషన్‌కు అప్పగిస్తామని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయడానికి, కర్ణాటక రాష్ట్ర పోలీసులు లాడ్జీలు, అతిథి గృహాలు, ఇతర స్థావరాల్లో ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. స్లీపర్-సెల్ కార్యకలాపాల గురించి ఏదైనా సమాచారం అందిన వెంటనే చర్య తీసుకోవడానికి నగరవ్యాప్తంగా స్థానిక పోలీసు స్టేషన్లలో అఃఎ, ఎః అధికారులను మోహరించారు.బెంగళూరులో పాకిస్తానీయులు ఉన్నారంటూ ఇటీవలి శాసనసభ సమావేశంలో పరమేశ్వర తెలిపారు. కర్ణాటక రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 137 మంది అక్రమ వలసదారులను గుర్తించి అరెస్టు చేసిందని, వారిలో 25 మంది పాకిస్తానీ జాతీయులు అని వెల్లడించారు. ఇందులో 84మందిని బెంగళూరు నగరంలోనే అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పాకిస్తాన్ నుండి వచ్చి సరియైన పత్రాలు లేని నివాసితులకు బెంగళూరు మహానగరం ప్రాథమిక కేంద్రంగా మారిందన్నారు.2024 చివరలో, ఇంటెలిజెన్స్ బ్యూరో సూచన ప్రకారం బెంగళూరు శివార్లలోని జిగాని పారిశ్రామిక బెల్ట్‌లో అధికారులు సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో నకిలీ పత్రాలతో చట్టవిరుద్ధంగా నివసిస్తున్న ఒక పాకిస్తానీ జాతీయుడు, మరో ముగ్గురు అనుమానితులను అరెస్టు చేశారు. వారికి నకిలీ పాస్‌పోర్ట్‌లు, గుర్తింపు తారుమారుకి దోహదపడే పెద్ద రహస్య నెట్‌వర్క్‌తో సంబంధాలున్నాయని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఇటువంటి స్లీపర్ సెల్స్ నెలలు, సంవత్సరాలు సైలెంట్‌గా ఉంటారని, పెద్ద టాస్క్‌లో భాగం అయ్యేవరకు నగరంలోని సాధారణ జనంతో కలిసిపోతారని నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నారు. స్లీపర్ సెల్స్‌పై ఫుల్ ఫోకస్ పెట్టిన బెంగళూరు పోలీసులు.. ఎలాంటి కమ్యూనల్ హింసకు తావు లేకుండా?. వారి అంతు తేల్చగలరా అన్నది మున్ముందు తేలనుంది.

## బ్యాన్ కీరవాణి....

**హైదరాబాద్ :** గత కొద్దిరోజుల నుండి ఆస్కార్ అవార్డు గ్రహీత కీరవాణి పై పలు ఆరోపణలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. మ్యూజిక్ డైరెక్టర్ గా ఎంతో బిజీ గా గడుపుతున్న ఆయన, ఈటీవీ షో లో 24 సీజన్స్ ని పూర్తి చేసుకున్న 'పాడుతా తీయగా' సింగింగ్ షోలో న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నాడు. ఈ షో ద్వారా రీసెంట్ గానే ఎలిమినేట్ అయినా ప్రవస్తి కీరవాణి, చంద్రబోస్ , సునీత వంటి వారిపై తీవ్రంగా విరుచుకుపడిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ వ్యవహారం పై కీరవాణి ఇప్పటి వరకు ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. దశాబ్దాల నుండి ఇండస్ట్రీ లో ఉంటున్న కీరవాణి పై ఇప్పటి వరకు ఇలాంటి సంచలన ఆరోపణలు ఎవ్వరూ చెయ్యలేదు. ఆ అంశంపై కీరవాణి కి సపోర్ట్ చేసే వాళ్ళు కొంత మంది ఉంటే, వ్యతిరేకించే వాళ్ళు కూడా కొంతమంది ఉన్నారు.కానీ కీరవాణి ఒక సింగింగ్ షోలో క్రిస్టియన్ మతాన్ని పొగుడుతూ హిందూ మరియు ఇతర మతాలను అగౌరవపరిచాడు అంటూ కొన్ని హిందూ సంఘాలకు చెందిన ప్రముఖులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇంతకు ఆయన ఏమన్నాడంటే 'నేను అన్ని మతాలను సమానంగా గౌరవిస్తాను. కానీ క్రిస్టియన్ మతం అంటే కొంచెం ఎక్కువ ఇష్టం. ఎందుకంటే కేవలం ఈ మతం లో మాత్రమే క్షమించే తత్త్వం ఉంటుంది. మిగతా మతాల్లో అది కనపడదు' అంటూ చెప్పుకొచ్చాడు. దీనిపై నెటిజెన్స్ మామూలు రేంజ్ లో ఫైర్ కాలేదు. ముఖ్యంగా హిందూ మతానికి సంబంధించిన వారు అయితే కీరవాణి ని ఏకిపారేస్తున్నారు. ఇతని సినిమాలు బ్యాన్ చేయాలి అంటూ ట్వీట్స్ వేస్తున్నారు. ఒక గురువును కీరవాణి ని ఉద్దేశిస్తూ మాట్లాడిన కొన్ని మాటలు ఇప్పుడు సోషల్ మీడియా లో సంచలనంగా మారాయి. ఇంతకు అతను ఏమి మాట్లాడాడో క్రింది వీడియో లో చూడండి.ఇక కీరవాణి ప్రస్తుతం చేస్తున్న సినిమాల విషయానికి వస్తే మెగాస్టార్ చిరంజీవి తో 'విశ్వంభర' చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తి అయ్యింది. రీసెంట్ గానే 'రామ రామ' అనే పాట కూడా విడుదలై మంచి రెస్పాన్స్ ని సొంతం చేసుకుంది. అదే విధంగా పవన్ కళ్యాణ్ 'హరి హర వీరమల్లు' చిత్రానికి కూడా ఆయన సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే రెండు పాటలు విడుదలై ఆడియన్స్ నుండి మంచి రెస్పాన్స్ ని సొంతం చేసుకుంది. ఈ రెండు కాకుండా ప్రస్తుతం పాన్ వరల్డ్ చిత్రం మహేష్ బాబు, రాజమౌళి చిత్రానికి కూడా ఈయనే సంగీత దర్శకుడు.

## దానం కారులో ఖర్చీఫ్

**హైదరాబాద్ :** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీకి దూరం అయ్యేటట్లే కనిపిస్తున్నారు. ఆయన చేస్తున్నవ్యాఖ్యలు, చేస్తున్న పనులు మళ్లీ బీఆర్ఎస్ కు దగ్గరయ్యేందుకేనన్నది స్పష్టంగా అర్థమవుతుంది. అందుకే తరచూ ఆయన చేస్తున్న కామెంట్స్ అధికార పార్టీకి వ్యతిరేకంగా, తాను ఎన్నికై బయటకు వచ్చిన బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా మారుతున్నాయి. ఈ సౌండ్ విన్న వారికి ఎవరికైనా దానం నాగేందర్ ఖచ్చితంగా తిరిగి కారు ఎక్కేందుకేనన్నది చిన్న పిల్లాడికి కూడా



అర్థమవతుంది. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఖైరతాబాద్ నియోజకవర్గంలో గెలిచిన దానం నాగేందర్ తర్వాత కాంగ్రెస్ కు అనుకూలంగా మారారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.మొదటి నుంచి అంతే... అంతటితో ఆగకుండా సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి కూడా 2024లో పోటీ చేసిన దానంనాగేందర్ ఓటమి పాలయ్యారు. అయితే గత కొంతకాలంగా అధికార పార్టీ నిర్ణయాలను బహిరంగంగానే వ్యతిరేకిస్తున్నారు. హైడ్రా కూల్చివేతలను ఆపేయాలనంటూ ఆయన హుకుం జారీ చేశారు. హైడ్రా వల్ల ప్రభుత్వ ప్రతిష్ట మరింత దిగజారి పోతుందని కూడా అన్నారు. అంతటితో ఆగకుండా దానం నాగేందర్ తన నియోజకవర్గంలో హైడ్రా కూల్చివేతలను అడ్డుకునే ప్రయత్నం కూడా చేశారు. దానం నాగేందర్ మూసీ నది ప్రక్షాళన జరగాలంటూనే అదే సమయంలో పేదల ఇళ్లను కూల్చితే తాను ఒప్పుకోనని తెగేసి చెబుతున్నారు. దానం నాగేందర్ కు మంత్రి పదవి వస్తుందని భావించినా అది సాధ్యంకాలేదు. దీంతో నాగేందర్ ఫ్రస్టేషన్ కు లోనవుతున్నట్లు కనిపిస్తుంది. తేలని నిర్ణయం తాజా వ్యాఖ్యలతో... ఇక మరో అడుగు ముందుకు వేసి హైదరాబాద్ యూనివర్సిటీ భూముల వివాదంలో నోటీసులు అందుకున్న ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ కు కూడా అండగా నిలిచారు. స్మితా సబర్వాల్ రీట్వీట్ చేసిన విషయాల్లో తప్పేమీ లేదని అనడంతో దానం నాగేందర్ నేరుగా ప్రభుత్వానికి వ్యతిరేకంగానే వ్యాఖ్యానించినట్లు స్పష్టమవుతుంది. స్మితా సబర్వాల్ కాంగ్రెస్ ను ఉద్దేశించి ఏమీ అనలేదని దానం నాగేందర్ వెనకేసుకొచ్చారు. మరొక వైపు ఈనెల 27వ తేదీన జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభ విజయవంతమవుతుందని కూడా దానం నాగేందర్ అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ఈ సభకు భారీ సంఖ్యలో జనం హాజరవుతారన్న ఆయన కేసీఆర్ ను చూసేందుకు, ఆయన మాటలను వినేందుకు ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని అని కారులో కర్చీఫ్ వేసినట్లయింది.

## కాళేశ్వరం నాసిరకం ప్రాజెక్ట్



-మొదటిపేజీ తరువాయి

ఎవరైనా కాళేశ్వరం చేపడతారా అని ప్రశ్నించారు. తమ్మిడిహట్టి పూర్తయితే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని పక్కన పెట్టారని ధ్వజమెత్తారు. మేడిగడ్డ కుంగిపోవడం చిన్న విషయం అన్నట్లుగా మాట్లాడారని అన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల పనికిరావని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చిందని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం 8వ వింత అని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. మూడేళ్లలో నిర్మాణం, మూడేళ్లలో కూలిపోవడం 8వ వింతగా కేసీఆర్ చెప్పిందే నిజం అయ్యిందని విమర్శించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వ బాగోతం బయటపడిందని విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ అని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద ఈ ప్రాజెక్టు కట్టకుండా.. కమీషన్ల కోసం వేరే చోట ప్రాజెక్టు కట్టారని మండిపడ్డారు. త్వరలోనే బాధ్యులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్డీఎస్ఏకు ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని విచారణకు ఎందుకు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ నేతలు అడుగుతున్నారని అన్నారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ ఇచ్చిన రిపోర్ట్‌పై కేటీఆర్‌కు అవగాహన లేదని, ఆయన మాట్లాడకపోవడం చాలా మంచిదని అన్నారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ నిర్మిస్తే విఫలం అవుతుందని రిటైర్డ్ ఇంజనీర్ అధికారులే చెప్పారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

**బీఆర్ఎస్ పాలనలో వరంగల్‌ను విధ్వంసం చేశారు**

**నాయిని రాజేందర్ రెడ్డి**

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ సభను వరంగల్ ప్రజలు బహిష్కరించాలని అన్నారు. ఇవాళ(శనివారం) వరంగల్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో బీఆర్ఎస్‌పై రాజేందర్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో వరంగల్‌ను విధ్వంసం చేశారని ఆరోపించారు. వరంగల్ జిల్లాను ఆరు ముక్కలు చేశారని మండిపడ్డారు. వరంగల్‌కు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. సభను పాత కరీంనగర్ జిల్లా.. ఇప్పటి హనుమకొండ జిల్లాలో పెట్టుకుని ఛలో వరంగల్ అంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ సభకు వరంగల్‌కు ఏం సంబంధమని నాయిని రాజేందర్ రెడ్డి ప్రశ్నించారు.

## సీతమ్మసాగర్‌కు కేంద్రం అనుమతిపై మంత్రి రియాక్షన్



-మొదటిపేజీ తరువాయి

మేడిగడ్డ కూలిపోయిందని..సీతమ్మ సాగర్ నిలబడుతుందా అని కేంద్రం అడిగిందన్నారు. సీడబ్ల్యూసీకి అన్ని వివరాలు పంపితే అప్పుడు అప్రూవల్ ఇచ్చారని వెల్లడించారు. పోలవరం బ్యాక్ వాటర్ విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. ముంపు నష్టం.. ప్రొటెక్షన్ వాల్ కోసం కేంద్రం నిధులు ఇవ్వాలని అడిగామని.. అందుకు కేంద్రం కొంత అనుకూలంగా ఉందని తెలిపారు. కృష్ణా జలాల వాటాలో తెలంగాణ రైతులకు బీఆర్ఎస్ ద్రోహం చేసిందని విమర్శించారు. తెలంగాణకు ఎక్కువ భాగం ఇవ్వాలని ట్రిబ్యునల్ ముందు వాదిస్తున్నామన్నారు. అంతరాష్ట్ర సమస్యలపై ప్రభుత్వం సీరియస్‌గా వర్కౌట్ చేస్తోందన్నారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదికపై బీఆర్ఎస్ మాట్లాడే తీరు ఖండిస్తున్నామన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర తాము ప్రాజెక్ట్ మొదలుపెట్టామని.. బీఆర్ఎస్ తమకు పేరు వస్తుందని రీడిజైన్ చేసి... లక్షన్నర కోట్లకు పెంచారని అన్నారు. కాళేశ్వరం కట్టిన డబ్బు బీఆర్ఎస్ వాళ్ళ జేబులో నుంచి కట్టలేదన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్ తాకట్టు పెట్టి మరీ కట్టారని మండిపడ్డారు. వాళ్ళే కట్టారు.. వాళ్ల హయంలోనే కూలిందని అన్నారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్ చూస్తే ఎంత దుర్మారం చేశారో అర్థం అవుతోందన్నారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్‌లో విషయాలు తెలంగాణ ప్రజలు గుర్తించాలని అన్నారు. ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి షిఫ్ట్ చేసి అన్యాయం చేశారని..ద్రోహం చేశారని మండిపడ్డారు. మేడిగడ్డనే కాదు.. సుందిళ్ళ, అన్నారం కూడా ప్రమాదంలో ఉందని ఎన్‌డీఎస్‌ఏ చెప్పిందని తెలిపారు. లక్ష కోట్లు దోపిడి చేసిన వాళ్లకు ఎలాంటి శిక్ష వేయాలో ఆలోచించాలన్నారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పారు. ఒకటి రెండు రోజుల్లో దీనిపై సమీక్ష చేస్తామన్నారు. బీఆర్ఎస్ లాగా చిల్లర ఆలోచనలు తమకు ఉండవన్నారు. 'మీ సభ ఎప్పుడూ ఉందో ఎన్‌డీఎస్‌ఏకు ఏం తెలుసు. అబద్ధపు మాటలు ఆపండి. ఎన్‌డీఎస్‌ఏ సూచనలే మేము నమ్ముతాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## రాజకీయాల్లోకి కొత్త జనరేషన్ రావాలి

-మొదటిపేజీ తరువాయి

నడిచానన్నారు. మీడియా స్వేచ్ఛకు సంకెళ్లు వేశారు. వాదన వినిపించేందుకు కొత్త దారులు వెతుక్కోవాల్సి వస్తుంది. రాజకీయాల్లోకి కొత్త జనరేషన్ రావాలంటూ ఆయన పిలుపునిచ్చారు. విద్యా, వైద్యం తదితర అంశాలపై నూతన పాలసీలను రూపొందించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశాను. దేశ పరిస్థితులను అర్థం చేసుకోవడానికి నా పాదయాత్ర ఎంతగానో ఉపయోగపడింది. విద్వేష రాజకీయాలను మార్చాలని అర్థం చేసుకున్నాను. ఎంతో మందిని కలిసిన తర్వాత చాలా విషయాలు తెలుసుకున్నాను. ఇండియాలో నూతన రాజకీయాలను నిర్మిద్దాం. అందరి ఆలోచనలు స్వీకరించి నూతన విధానాన్ని కొనసాగిద్దాం. పాదయాత్రలో ఒక వ్యక్తి వచ్చి ఐ లవ్ యూ అని చెప్పారు. ప్రేమ, ఆప్యాయతను ప్రజలతో పంచుకోవడం మొదలు పెట్టాను. పాదయాత్రలో అనేక మందిని కలిసిన తర్వాత విద్వేషపు బజారుల్లో ప్రేమ దుకాణాన్ని తెరిచానని స్లోగన్ తీసుకున్నాను" అని రాహుల్ పేర్కొన్నారు.

అన్ని వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యం: సీఎం రేవంత్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడమే తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. భారత్ సమ్మిట్‌లో ప్రసంగించడం గర్వంగా భావిస్తున్నా.. తెలంగాణకు ఎంతో గొప్ప చరిత్రతో పాటు ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నాయి. విద్యార్థులు, కార్మిక సంఘాలు, రైతులు, మహిళలు ఉద్యమానికి నాయకత్వం వహించారు. వారి పోరాటం వల్లే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని రేవంత్ అన్నారు.జ

# సంపాదకీయం

## వివాదాస్పదమవుతున్న గవర్నర్ వ్యవస్థ

దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాధినేతలూ వర్సెస్ రాజ్యాంగాధినేతల మధ్య ఘర్షణ వాతావరణం రోజురోజుకు చర్చనీయాంశం అవుతోంది. రాష్ట్రాల్లో గవర్నర్ వర్సెస్ గవర్నమెంట్ మధ్య దూరం మరింత పెరుగుతోంది. కేంద్ర, రాష్ట్రాల్లో విభిన్న ప్రభుత్వాలున్నప్పుడు ఈ ఘర్షణ అనివార్యమవుతోంది. అధికారాల విషయంలో ఎప్పుడూ ఏదో ఒక అలజడి జరుగుతూనే ఉంది. తరుచూ ఏవో ఒక ప్రకంపనలు చెలరేగుతూనే ఉన్నాయి. కేరళ, తమిళనాడు ఇలా ఒక్కోరాష్ట్రంలో గవర్నర్ వ్యవస్థ వివాదం అవడంతో దేశవ్యాప్తంగా చర్చనడుస్తోంది. రాష్ట్రాలలో గవర్నర్లు, నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీతో సహా కేంద్ర భూభాగాల్లో లెఫ్టినెంట్ గవర్నర్లు లేదా అడ్మినిస్ట్రేటర్ ఉన్నారు. గవర్నర్ నామమాత్రపు అధిపతిగా వ్యవహరిస్తారు, అయితే నిజమైన అధికారం రాష్ట్రాలలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వారి మంత్రి మండలిపై, కేంద్ర పాలిత ప్రాంతాల్లో లెఫ్టినెంట్ గవర్నర్ లేదా అడ్మినిస్ట్రేటర్ వద్ద ఉంటుంది. ఢిల్లీ, పుదుచ్చేరి మినహా గవర్నర్ ఒక ముఖ్యమంత్రి నేతత్వంలోని మంత్రుల మండలితో అధికారాన్ని పంచుకుంటారు. ఆర్టికల్ 153 ప్రకారం ప్రతి రాష్ట్రానికి ఓ గవర్నర్ అవసరం. గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లను ఐదేళ్ల కాలానికి భారత రాష్ట్రపతి నియమిస్తారు. ఆర్టికల్ 154 ప్రకారం రాష్ట్ర గవర్నర్‌కి కార్యనిర్వాహక అధికారం ఉంటుంది. పరోక్షంగా అధికారుల ద్వారా పరిపాలన చేయవచ్చునేది దీనర్థం. అయితే గవర్నర్ వ్యవస్థ అనేది స్వాతంత్ర్యానికి పూర్వం అంటే బ్రిటీష్ పాలన నుండే ఉన్నది. అప్పట్లో వైశ్రాయ్ కీలకమైన పదవి. గవర్నర్ కేవలం కార్యనిర్వాహక అధిపతి. బ్రిటీష్ చట్టాలకు అనుగుణంగా నాడు ఏర్పడిన ఈ వ్యవస్థ ఇప్పటికీ కొనసాగుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గవర్నర్ వ్యవస్థ వారధిలా ఉండాలనే ఉద్దేశంతో దీనిని కొనసాగిస్తున్నారు. కానీ ఇదే గవర్నర్ వ్యవస్థను ఆసరా చేసుకుని కేంద్ర ప్రభుత్వాలు, రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయించిన సందర్భాలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఓ బిల్లును ఆమోదించినప్పుడు స్పష్టత కోరే అధికారం గవర్నర్‌కు ఉంది. అయినా ఆ బిల్లును అమలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే. దేశంలో గవర్నర్లకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య వివాదాలు కొత్తేమీ కాదు. చాలా రాష్ట్రాల్లో గతంలో ఇలాంటి వివాదాలు తారాస్థాయికి వెళ్లాయి. మొన్నటిదాకా ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ వర్సెస్ అక్కడి గవర్నర్ మధ్య వివాదం గతంలో నిత్యకత్యంలా మారింది. అసలు గవర్నర్ పదవి అనేది ఫెడరల్ వ్యవస్థలో ప్రధాన పాత్ర పోషించాల్సిన బాధ్యతాయుతమైన స్థానం. అయితే ఇక్కడ బాధాకరమైన విషయమేమంటే రాష్ట్రాల్లో ప్రత్యర్థి పార్టీ ప్రభుత్వం ఉన్నపుడు, కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న గవర్నర్లు ప్రభుత్వ విధానాలను అడ్డుకోవడం వంటి ఆరోపణలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు ఒక చారిత్రాత్మకమైన నిర్ణయంగా మిగిలింది. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి వ్యవహారంపై ఇచ్చిన తీర్పులో, రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్ తిరస్కరించినా, మళ్లీ అవే బిల్లులు తిరిగి రెండోసారి ఆమోదించి పంపినప్పుడు వాటిని రాష్ట్రపతికి పంపకుండా తన వద్దే ఉంచుకోవడాన్ని కోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రభావం చూపే అంశంగా ఉందని, గవర్నర్ తన పదవి ద్వారా స్వాతంత్ర్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించొద్దని హెచ్చరించింది. అలాగే బిల్లులను ఆమోదించడంలో ఆలస్యం చేయకూడదని, మూడు నెలల వ్యవధిలోనే నిర్ణయం తీసుకోవాలని కోర్టు సూచించింది. అలాగే వైస్ ఛాన్సలర్లు, ఇతర విద్యా వ్యవస్థ సంబంధిత నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలపై జాప్యం చేయకూడదన్న సూచన కూడా ఈ తీర్పులో ఉంది.అయితే ఇది కేవలం తమిళనాడు గవర్నర్ విషయంలోనే కాకుండా, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు ఈ తీర్పు మార్గదర్శకంగా నిలుస్తుందనేది న్యాయనిపుణుల అభిప్రాయం. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో కేంద్ర, రాష్ట్ర సంబంధాల్లో స్పష్టత తీసుకురావడంతో పాటు, ఫెడరల్ వ్యవస్థను మరింత బలపరిచే దిశగా ఉన్నది. కాబట్టి ఇప్పటికైనా గవర్నర్ వ్యవహారశైలి మారకపోతే, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం దిగజారే ప్రమాదం ఉంది. గవర్నర్ ఒక స్నేహితుడిగా, మార్గదర్శకుడిగా, రాజ్యాంగ ప్రమాణాలను గౌరవించే వ్యక్తిగా ఉండాలన్నది ఈ తీర్పు ద్వారా వెల్లడైన సందేశం. ఈ గవర్నర్ల వివాదమనేది మన తెలుగు నేలను కూడా గతంలో ఆవహించిన సందర్భాలు ఉన్నాయి. ఉమ్మడి ఎపి, రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఇప్పటి వరకు పనిచేసిన గవర్నర్లలో అత్యంత వివాదాస్పదుడు రామ్‌లాల్. 1984లో ఎన్‌టి రామారావు ప్రభుత్వాన్ని అప్రజాస్వామికంగా రద్దు చేసి నాదెండ్ల భాస్కరరావును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అనుమతించిన గవర్నర్‌గా ఆయన చరిత్రలో నిలిచారు. ఆనాటి కాంగ్రెస్ సారథ్యంలో ఇందిరా గాంధీ అయినా, నేడు బిజెపి సారథ్యంలో నరేంద్ర మోడీ అయినా కేంద్రంలో ప్రభుత్వం మారిన ప్రతీసారి రాష్ట్రాల్లో తమ ఇష్టానుసారంగా గవర్నర్లను మార్చే చర్యల వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు గవర్నర్ వ్యవస్థే ఇబ్బందికరంగా మారింది. దాని పర్యవసానంగానే నేడు గవర్నర్లు కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్లుగా వ్యవహరిస్తూ బిజెపియేతర రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఆయా ప్రభుత్వాల నేతత్వంలో అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను క్లియర్ చేయటం లేదు. దీనివల్ల గవర్నర్ వ్యవస్థ రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి భంగం కలిగిస్తుంది. ఇది రాష్ట్రాల మధ్య విభేదాలకు దారితీస్తుంది. మోడీ ప్రభుత్వం గవర్నర్లను అడ్డుపెట్టుకుని రాష్ట్రాల హక్కుల మీద, రాజ్యాంగంలోని ఫెడరల్ సూత్రాల మీద తీవ్రమైన దాడి చేయడం 2014 నుండి జరుగుతూనే ఉంది. మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అరుణాచల్‌ప్రదేశ్, గోవా, కర్నాటక, కేరళలో ఈ దాడులను చూశాం. గవర్నర్లకు రాజ్యాంగం ఇచ్చిన కొన్ని విచక్షణాధికారాలను ఉపయోగించుకుని వారు సమాంతర అధికార కేంద్రాలుగా మారడానికి ప్రయత్నిస్తున్నారు. మన రాజ్యాంగంలోని అన్ని మౌలిక అంశాల మీద అంటే లౌకికత్వం, ప్రజాసామ్యం ముఖ్యంగా పార్లమెంటరీ ప్రజాసామ్యం, ఫెడరలిజం మొదలైన రాజ్యాంగ మౌలిక అంశాలన్నింటి మీద జరుగుతున్న దాడిలో ఇదో భాగం. అందుకే ప్రజాస్వామ్యంలో ఏమాత్రం ప్రాధాన్యత లేకుండా ఆరో వేలుగా ఉండి, అసలు ప్రజాస్వామ్యాన్నే పెను ప్రమాదంలోకి నెడుతున్న ఈ గవర్నర్ వ్యవస్థ అవసరం ఇంకా ఉన్నదా? అని ఆలోచించాల్సిన సమయం వచ్చింది.

# తెలంగాణ సాధనలో తెరాస పాత్ర సింహావలోకనం

తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఏప్రిల్ 27 మరిచి పోలేని రోజు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా తె.రా.స పార్టీ ఆవిర్భవించిన రోజు. ఆనాడు కేసీఆర్ మరి కొందరి భాగస్వామ్యంతో తె.రా.స ఉద్యమ పార్టీ ఏర్పాటు జరగక పోతే, నేటి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తెలంగాణ ప్రజల చిర కాల వాంచితంగానే మిగిలి పోయి ఉండేదేమో. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన తొలి దశలో ఉవ్వెత్తున ఎగసిన ఉద్యమం స్వార్థ ప్రయోజనాల కారణంగా చల్లారి పోగా, మలి దశ ఉద్యమం కేసీఆర్ సమర్థ నాయకత్వం, వ్యూహాత్మక ఎత్తుగడలు, ప్రణాళికా బద్ధమైన కార్యక్రమాలు, రాజకీయ జేఏసీ ఏర్పాటు, ఉద్యోగ, స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు, గ్రామ గ్రామాన ఉద్యమ రూపాలు, ప్రధానంగా ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యాన్ని కల్పించిన నేపద్యం వెరసి లక్ష్య సాధనకు దోహదం అయింది. తొలిదశ తెలంగాణ ఉద్యమం, మలిదశలో తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ ప్రారంభించిన కార్యక్రమాలు కేసీఆర్ పై తొలగని ప్రభావం చూపాయి. 2001లో కొత్తగా ఉత్తరాఖండ్, జార?ండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ఏర్పాటు నేపద్యం తెలంగాణ ఏర్పాటు సాధ్యాసాధ్యాల గురించి చర్చలకు తెర లేపాయి. ఈ క్రమంలోనే తెలంగాణ ఉద్యమకారులతో ఏర్పాటుచేసిన సమావేశాల్లో రాష్ట్ర సాధన ఉద్యమం గురించి కేసీఆర్ విస్తృతంగా చర్చించారు. ఫలితంగా ప్రజల మనోభావాలకు అనుగుణంగా, తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటుచేయాలన్న ఆలోచనను బలపరిచాయి. ఫలితంగా, 2001 ఏప్రిల్ 27 న కల్వకుంట్ల చంద్రశేఖరరావు అప్పటి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి పదవికి, శాసనసభా సభ్యత్వానికి, తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి, తన ఆలోచనలతో ఏకీభవించిన కొందరు నాయకులతో కలిసి తెరాసను ఏర్పాటు చేశారు. నిజాం మనుమరాలు సలీమా బాషా (అస్మత్ బాషా కుమార్తె), ఆమె కుమార్తె రఫత్‌షా ఆజంపురాలు తెలంగాణకు మద్దతు ప్రకటించారు. పాతబస్తీలోని ముస్లిం వర్గాలు తెలంగాణకు వ్యతిరేకం కాదని అన్నారు. 2001 ఏప్రిల్ 27న కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసం జలదృశ్యంలో టీఆర్?ఎస్? పార్టీ పురుడు పోసుకుంది. సుదర్శన్ రావు, నాయిని నర్సింహారెడ్డి, హన్మంతరావు, గాదె ఇన్నయ్య, వి. ప్రకాశ్ , నిమ్మ నర్సింహారెడ్డి, నారాయణరెడ్డి, గొట్టె భూపతి, మందాడి సత్యనారాయణరెడ్డి, హరీశ్ రావు తదితరులు ఆనాటి కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉన్నారు. సుమారు ఏడాదికి పైగా జలదృశ్యం లోనే టీఆర్ ఎస్ పార్టీ కార్య కలాపాలు సాగాయి. 2001 మే 17న కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ కాలేజీ గ్రౌండ్ లో నిర్వహించిన బహిరంగ సభ ఉమ్మడి ఏపీ రాజకీయాల్లో పెను మార్పులకు బీజం వేసింది. జేఎంఎం చీఫ్ , అప్పటి జార?ండ్ సీఎం శిబూ సోరెన్ ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొన్ని రోజుల తర్వాత తెలంగాణ రాష్ట్ర సమితి కార్యకలాపాలు నందినగర్ , హైదరాబాద్ లోని కేసీఆర్ నివాసానికి మారాయి. ఆరు నెలల తర్వాత ఎమ్మెల్యే కాలనీలోని మాజీ మంత్రి వేదంతరావు ఇంటికి పార్టీ కార్యాలయాన్ని మార్చారు. 2004లో వైఎస్ ప్రభుత్వం బంజారాహిల్స్ రోడ్? నంబర్? 12లో ప్రస్తుతం తెలంగాణ భవన్? ఉన్న స్థలాన్ని టీఆర్ఎస్ కు కేటాయించింది. రేకుల షెడ్డు వేసి టీఆర్?ఎస్? పార్టీ ఆఫీసు నిర్మాణాన్ని ప్రారంభించారు. 2006లో తెలంగాణ భవన్ ను ప్రారంభించారు. పార్టీకి సైద్ధాంతిక భూమిక కల్పించడం దగ్గర్నుంచి కార్యాచరణను నిర్దేశించడం వరకు , తెలంగాణ సమాజాన్ని, దేశ రాజకీయ వ్యవస్థ స్వభావాన్ని లోతుగా అధ్యయనం చేసి, అర్థం చేసుకుని, తెలంగాణ ఉద్యమ వ్యూహానికి రూపకల్పన చేశారు కేసిఆర్. స్ట్రీట్ ఫైట్ స్థానంలో




స్టేట్ ఫైట్ ఉండాలని భావించి , అందుకు వాహకంగా తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్ )ని ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దారు. 2004 లో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీతో ఎన్నికల పొత్తు పెట్టుకుని, టిఆర్ఎస్ 26 మంది ఎమ్మెల్యేలను, 5 మంది ఎంపిలను గెలుచుకుంది. తద్వారా శాసనసభ, లోకసభలలో స్థానాలను పొందింది. టిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ కేంద్ర మంత్రిగా కొంతకాలం పనిచేశారు. కొంతకాలం పోర్ట్‌ఫోలియో లేకుండా కూడా కొనసాగారు. 2006 లో తన మంత్రిత్వ శాఖకు రాజీనామా చేశారు. సెప్టెంబర్ 2006 లో కెసిఆర్ కరీంనగర్ లోక్ సభ స్థానానికి రాజీనామా చేసి ఉప ఎన్నికలో భారీ మెజారిటీతో గెలిచారు. ఏప్రిల్ 2008 లో, టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలచే రాజీనామా చేయించి, రాష్ట్ర ప్రభుత్వం నుండి వైదొలిగారు. కానీ, ఈ ఉప ఎన్నికలో టిఆర్ఎస్ 7 ఎమ్మెల్యే, 2 లోక్ సభ స్థానాలను మాత్రమే నిలుపుకో గలిగింది. 2009 ఎన్నికలలో టిడిపి పొత్తుతో టిఆర్ఎస్ 10 ఎమ్మెల్యే సీట్లు, 2 ఎంపి సీట్లు మాత్రమే గెలుచుకో గలిగింది. తెలంగాణ రాష్ట్ర సమితి 2004 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు, నాటి కాంగ్రెస్ అధినేత్రి సోనియాతో కరీంనగర్‌లో ప్రత్యేక తెలంగాణ ఇస్తామని ప్రకటింప జేయడం, రాష్ట్రపతి ప్రసంగంలో తెలంగాణ అంశాన్ని చేర్చడం, యూపీఏ కనీస ఉమ్మడి ప్రణాళిక (కామన్ మినిమమ్ ప్రోగ్రాం)లో తెలంగాణ అంశం చేర్చడంలో టీఆర్ఎస్ విజయం సాధించింది. తెలంగాణకు అనుకూలంగా దాదాపు 36 పార్టీలు లేఖ ఇవ్వడంలో ఢిల్లీ వేదికగా టీఆర్ఎస్ పార్టీ కృషి చేసింది. "కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో" అంటూ కేసీఆర్ నవంబర్ 29, 2009 న, కేసిఆర్ నిరవధిక నిరాహార దీక్షను చేపట్టారు. ఆయన దీక్షతో తెలంగాణలో ఉద్యమం ఉధృతం అయింది. డిసెంబర్ 7 న అఖిలపక్ష సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చింది. దీంతో దిగివచ్చిన యూపీఏ2 ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటు దిశగా ప్రక్రియ ప్రారంభిస్తామంటూ 2009 డిసెంబర్ 9న ఒక ప్రకటన చేసింది. కానీ, కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల నుంచి నిరసనలు వెల్లువెత్తడంతో డిసెంబర్ 23న ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. తెలంగాణ ఏర్పాటుపై అందరి అభిప్రాయాలను సేకరించేందుకు శ్రీకృష్ణ కమిటీని ఏర్పాటు చేసింది.తెలంగాణ జెఎసి, అనేక సంస్థలు, ప్రొఫెసర్ కోదండరం దాని ఛైర్మన్‌గా టిజెఎఎస్ ప్రారంభించిన పలు ఆందోళనలు, నిరసనలలో టిఆర్ఎస్ గ్రామస్థాయి నుండి చురుకుగా పాల్గొన్నారు. ఈ రాజకీయ ఐక్య కార్యాచరణ కమిటి ప్రత్యేక తెలంగాణ కోసం కేంద్రంపై ఒత్తిడిని తీవ్రం చేసింది. 2010 డిసెంబర్ 16న వరంగల్‌లో టీఆర్ఎస్ తలపెట్టిన మహా గర్జనకు 20 లక్షల మంది హాజరు అయ్యారు. శ్రీకృష్ణ కమిటీ నివేదిక సమర్పణ తర్వాత 2011 జనవరి నుండి టీఆర్ఎస్ అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టింది.తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో భాగంగా 2013 అక్టోబర్‌లో తెలంగాణ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.2014 ఫిబ్రవరి 18న లోక్‌సభ, 20న రాజ్యసభ ఆమోదం తెలిపింది. మరో వైపు 2014 ఏప్రిల్‌లో సాధారణ ఎన్నికలు జరుగగా, మే 16న ఫలితాలు వచ్చాయి. తెలంగాణలోని 119 అసెంబ్లీ స్థానాలకు గాను టీఆర్ఎస్ 63, 11లోక్‌సభ స్థానాలను గెలుపొందింది. దీంతో తెలంగాణలో జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావంతో పాటు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. 2018 డిసెంబరు 7 న జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ 88 స్థానాల్లో గెలుపొంది ఘనవిజయం సాధించి, డిసెంబరు 13 గురువారం మధ్యాహ్నం 1:25 నిమిషాలకు రాజ్ భవన్‌లో కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. మలి సారి పదవీ బాధ్యతలు చేపట్టారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ధ్యేయంగా పార్టీని స్థాపించిన ఉద్యమ నేత కేసీఆర్ రెండు సార్లు అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా స్వయం పాలనా పగ్గాలు చేపట్టారు. తెలంగాణలోని సంఘాలు, విద్యార్థులు, రాజకీయ నేతల సహాయంతో ఉధృతంగా ఉద్యమం చేసి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన టీఆర్?ఎస్, ఎన్నో ఆటుపోట్లను చవిచూసింది. ఎందరో పార్టీని వీడి వెళ్ళారు. ఎందరో చేరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పూర్తి స్థాయి బలమైన రాజకీయ పార్టీగా మారింది. కేసిఆర్ నేతృత్వంలో ప్రస్తుతం భారతీయ రాష్ట్ర సమితిగా పేరు మార్చుకుని, రాష్ట్ర రాజకీయాలలో కీలక పాత్ర పోషిస్తూ , ఇటీవలి సాధారణ ఎన్నికల్లో ఓటమిని చవి చూసి, అధికారాన్ని కోల్పోయి, ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ, గడ్డుకాలంలో కొట్టుమిట్టాడుతున్నది.

# విశాఖ పోరాట యోధుడు అమృత రావు

తమనంపల్లి అమృతరావు. ఈ పేరు చాలా మందికి తెలియదు. 59 ఏళ్ళక్రితం విశాఖలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు పెద్ద ఎత్తున ఉద్యమం జరిగింది. ఒక పోరాట యోధుని మొండి పట్టు, మొక్కవోని దీక్షతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి విశాఖలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు సఫలం కాగా, నేడు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు, పోరాడి తెచ్చుకున్న ఫ్యాక్టరీ ప్రైవేటు పరం కాబోతోంది. ఈ నేపద్యంలో నాడు విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం దీక్షా దక్షులై విజయం సాధించి గొప్ప పోరాట యోధుని గుర్తుకు చేసుకోవాల్సిన తరుణం, సందర్భం. విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు 57ఏళ్లు దాటినా తెలుగు ప్రజల హృదయాలలో ప్రతిధ్వనిస్తున్న నినాదమది. మరచి పోలేని జ్ఞాపకాలను ఇప్పటికీ గుర్తించే అలాంటి నినాదాన్ని అమృత తుల్యం చేసి, శాశ్వతం చేసిన మహనీయుడు తమనంపల్లి అమృతరావు. అలా ఉక్కు పరిశ్రమను ఏర్పాటు, తద్వారా ఆధునిక విశాఖ నిర్మాణంలో ఆయన పాత్ర అపూర్వం, అనిర్వచనీయం. అమోఘం. 1920 అక్టోబరు 21 తేదీన గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం విశదల గ్రామంలో ఆరుళప్ప అన్నమ్మ దంపతులకు జన్మించారు. చిన్న తనం నుండి రాజకీయాల మీద ఆసక్తి ఎక్కువ ఉండేది. కర్నూలు జిల్లా డోన్లో విద్యాభ్యాసం చేసిన అమృతరావు చిన్న వయస్సు లోనే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం గడిపారు. నేతాజీ స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీలో కొంతకాలం పనిచేశారు. నైజాం ప్రాంతంలో జరిగిన రజాకార్ల ఉద్యమంలో పాల్గొన్న అమృత రావు నిజాం రైల్వే శానిటరీ ఉద్యోగ సంస్థ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. భాషా ప్రాతి పదికన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రకాశం పంతులు నివాస గృహం ఎదుట నిరాహార దీక్ష చేశారు. పొట్టి శ్రీరాములు చేస్తున్న దీక్ష నేపథ్యంలో పలువురు రాష్ట్ర నాయకుల సూచన మేరకు నిరాహార దీక్షను విరమించారు. విశాఖలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని కేంద్రం అప్పట్లో ప్రకటన చేసినా కూడా అది ఆచరణకు నోచుకోలేదు. దాంతో, రాష్ట్ర, కేంద్ర పాల కుల ఉదాశీనత ఓ వైపు, మరో వైపు ఉక్కు పరి శ్రమ వేరే రాష్ట్రాలకు తరలి పోతుందన్న ఆందోళన నేపథ్యంలో చెప్పిన మాటకు కట్టుబడి విశాఖలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాల్సిందేనని ఎలుగెత్తి అరచి ఒకే ఒక గొంతు అమృతరావుదే. అంతవరకూ విశాఖకు ఉక్కు పరిశ్రమ కావాలని కోరిన వారే తప్ప దాని, ఆచరణాత్మక కార్యక్రమాలు చేపట్టింది లేదు. పతాకస్థాయికి చేర్చి భారీ ఉద్యమాన్ని నిర్మించిన ఘనత మాత్రం అమృతరావుదే నని చెప్పాలి. ఆ 1966 సంవత్సరం అక్టోబర్ నెల 14వ తేదీ ఆరో ఓ మహోద్యమానికి శ్రీకారం చుట్టిన రోజు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 56 రోజులు అకుంఠిత దీక్ష చేపట్టి, అమరణ దీక్షలోనే అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు బాటను నడచి, చరిత్ర గర్వించిన మరో గొప్ప ఉద్యమానికి ఆవిష్కరణ జరిగిన రోజు. అదే "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" నినాదంతో అమృతరావు చేపట్టిన పోరు. అమృతరావు విశాఖ కలెక్టరేట్ వద్ద ఆమరణ దీక్ష చేపట్టగా.. "విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు"నినాదంతో ఆంధ్ర దేశాన్ని కుదిపేసింది.ఆ ఉద్యమంలో 32 మంది ప్రాణాలను కోల్పోయారు. విద్యార్థులు బందులు నిర్వహించారు. ఈ దీక్ష రాష్ట్రంలోని నిరుద్యోగ యువత, విద్యార్థులను కదిలించింది. వామపక్షాలను ఉద్యమం వైపు అడుగులు వేయించింది. అన్ని రాజకీయ పక్షాలతో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో తెన్నేటి విశ్వనాథం, యం.వి.భద్రం, రావిశాస్త్రి, చౌదరి సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. అమృతరావు దీక్షకు మద్దతుగా జనసంఘ్ పార్టీ నాయకులు, ప్రజాపార్టీ నాయకులు దీక్ష చేశారు. రోజులు గుడు స్తున్నా. ఆరోగ్యం క్షీణిస్తున్నా కూడా అమృతరావు వెనక్కు తగ్గలేదు. మొక్కవోని దీక్షతో ఉక్కు కల్పమే చూపించారు. అమృతరావు దీక్ష విరమింప జేయాలని నాటి పీసీసీ అధ్యక్షుడు తిమ్మారెడ్డి, వావిలాల గోపాలకృష్ణయ్య, అప్పుడు దొర, భాట్టం శ్రీరామ్మూర్తి కొందరు కాంగ్రెస్ నాయకులు కేంద్రాన్ని కోరారు. అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి పాటు, ఎంపీలు, మంత్రులు అంతా కూడా ఆయనను దీక్ష నుంచి విరమించు కోమని కోరారు. అదేం కుదరదు కచ్చితమైన ప్రకటన రావాల్సిందే, లేదా నా చావును అంతా చూడాల్సిందేనని భీష్మించుకు కూర్చున్నారు. కాసు బ్రహ్మానందరెడ్డి ఆఘమేఘాల మీద ఢిల్లీకి వెళ్లి అక్కడి పెద్దలను కలసి విశాఖ ఉక్కు ఉద్యమాన్ని గురించి వివరించారు. అప్పటికే కొత్తగా ప్రధానమంత్రి అయిన శ్రీమతి ఇందిరాగాంధీ దృష్టిలో విశాఖ ఉక్కు ఉద్యమం పడింది. అమృతరావు మొండితనాన్ని గురించి ఆమె తెలుసు కున్నారు. విశాఖలోనే ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని లిఖిత పూర్వకంగా ఇచ్చారు. కాసు బ్రహ్మానందరెడ్డి విశాఖకు నేరుగా వచ్చి, కలెక్టరేట్ వద్ద దీక్షలో ఉన్న అమృతరావుకు కేంద్రం ప్రకటనను వినిపించి, నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఆ విధంగా విశాఖలో 1971లో ఉక్కు కర్మాగారం ఏర్పడింది. ఆయన సతీమణి చిరంజీవి కూడా గుంటూరులో విశాఖ ఉక్కు కోసం పది రోజులు ఆమరణ దీక్ష చేయడం గమనార్హం. అమృతరావు తమ జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేయదలచి గాంధీజీ మిషన్ అనే సంస్థను స్థాపించారు. 1956లో ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి మధ్య నిషేధ కార్యకర్తల మండలికి సభ్యులయ్యారు. గుంటూరు పట్టణం లో పొట్టి శ్రీరాములు నగర్ ఏర్పాటుకు కృషి చేసి వందలాది నిరు పేదలకు వసతి సౌకర్యం కలిగించారు 1971లో జై.ఆంధ్ర ఉద్యమంలో ఆది ఆంధ్ర సేవను స్థాపించారు. ఎస్సీ కార్పొరేషన్ నిధులతోవారి అభ్యున్నతికి కృషి చేశారు. అమృతరావు హైదరాబాద్ జంట నగరాలలో సెట్విన్ బస్సుల ఏర్పాటుకు కృషి చేశారు. జాతీయ ప్రొహిబిషన్ కౌన్సిల్ సభ్యుడిగా వ్యవహరించారు. మన పుణ్యభూమి వారపత్రికకు సంపాదకులుగా వ్యవహరించిన అమృతరావు 1989 ఏప్రిల్ 27న కన్నుమూశారు. ప్రజల కోసం అమృతరావు పోరాటం తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలన్న డిమాండుతో మొదలైంది. ప్రత్యేక రాష్ట్రం కోరుతూ అప్పటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులుకు రక్తంతో లేఖ రాశారు. మద్రాసులో సీఎం కార్యాలయం ఎదుట దీక్షకు కూర్చున్నారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తి మేరకు ఆ దీక్ష విరమించారు.

# మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**శ్రీనిధి అనేది పేద మహిళల పెన్నిధి**

**ఇందిరమ్మ ఇండ్లలో అవినీతిని సాహించేది లేదు**



**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్** సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 60 లక్షలతో కొనుగోలు చేసిన ట్రాక్టర్ ట్రాలీలను మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులతో ఏర్పాటు చేసిన స్కూల్ డ్రెస్ ల మేకింగ్ ను సెంటర్ ను ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...సీఎంప్రకటించిన విధంగా సంవత్సరానికి రెండు చీరలను మహిళలకు అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం పంపిణీ చేసిన బతుకమ్మ చీరలు ఉపయోగించడానికి వీలు లేకుండా ఇచ్చారని విమర్శించారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా సుల్తానాబాద్ మండల మహిళా సమైక్యకు ఒక బస్సు ఇచ్చేందుకు ప్రభుత్వం మంజూరి ఇచ్చిందన్నారు. ఈ బస్సును ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం ద్వారా ఆర్థికంగా ఎంతో ప్రయోజనం పొందడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులకు గత ప్రభుత్వం రద్దు చేసిన బీమా సౌకర్యాన్ని పునరుద్ధరించనున్నట్టు పేదలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుండి అవినీతికి పాల్పడితే సహించేది లేదని స్పష్టం చేశారు. త్వరలోనే గట్టేపెల్లి నుండి సుల్తానాబాద్ కు కొత్త పైప్ లైన్ మరియు పట్టణంలో మంచినీటి ట్యాంకులను నిర్మిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్, గాజుల రాజమల్లు, సాయిరి మహేందర్, దామోదర్ రావు, అబ్బయ్య గౌడ్, బిరుదు కృష్ణ, చిలుక సతీష్ అధికారులు మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ ఫలాలను సామాన్యులకు అందించడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండల పరిధిలో ని వెంకటాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణ మరియు గాంధీ శాంతి సందేశం గడప గడపకు వెళ్ళి వివరించే పాదయాత్ర మండల నాయకులు గ్రామంలోని కార్యకర్తలతో కలిసి డాక్టర్ బాబ సాహెబ్ అంబేద్కర్ మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూల మాల వేసి అక్కడి నుంచి గ్రామంలో ప్రతి గడప గడపకు వెళ్ళి కరపత్రాలు పంచుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఏ విధంగా అణిచి వేస్తుందో వివరిస్తూ పాదయాత్ర చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా జరగని బీసీ కుల గణన చేసి అలాగే ఎస్సీ వర్గీకరణ బిల్లు ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మన కాంగ్రెస్ ప్రభుత్వానికె దక్కిందన్నారు. అదే విధంగా పేదలకు సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్న రాష్ట్రం దేశం లోనే మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఎలక్షన్లో చెప్పిన హామీలను నెరవేర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గడపగడపకు తిరిగి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో, కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి మండల అధ్యక్షుడు బీస బాల్ రాజు, గ్రామస్తులు సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు నంబి ఇస్తారీ, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, సేవాదళ్ మండల అధ్యక్షులు సంతోష్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మావిళ్ళ పల్లి వంశీ, బండి సుదర్శన్, నంబి ఐలేన్, ఆంజనేయులు పరమేశ్, కిరణ్, శంకర్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన బంద్ పిలుపు




**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్** జమ్మూకాశ్మీర్ లోనీ పహల్గామ్ లో హింసాత్మకమైన సంఘటన ఉగ్రవాదుల దాడికి నిరసనగా హిందూ ఐక్య వేదిక సుల్తానాబాద్ మున్సిపాలిటీ కూకట్ల నాగరాజు అధ్వర్యంలో బంద్ పిలుపుకు స్వచ్ఛందంగా వర్తక, వ్యాపారులు దుకాణాలు, మార్కెట్, పెట్రోల్ బంక్, వివిధ రకాల సంఘాలు, వాకర్స్ అసోసియేషన్, మత సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు, హిందూ బంధువులు, ప్రజలు స్వచ్ఛందంగా అందరూ పాల్గొని బంద్ పిలుపు విజయవంతం చేయడం సంఘీభావం తెలిపిన బిజెపి జిల్లా అద్యక్షులు కర్రే సంజీవ రెడ్డి బిజెపి జాతీయ నాయకులు ఎస్. కుమార్ గుర్రాల మల్లేశం,మిట్టపల్లి ప్రవీణ్ పాల్గొని ఆర్టికల్ 370 రద్దు తరువాత శాంతి భద్రతలతో అభివృద్ధి పథంలో వెళుతున్న దేశంలో అలజడి రేపడానికి కేవలం హిందువులు అనే కారణం చేత కొంతమంది మతోన్మాద టెర్రరిస్టులు కాశ్మీర్లో హిందువులను క్షుణ్ణంగా తనకి చేసి మరీ కాల్చి చంపడంజరిగిందని ఈహింసాత్మకమైన సంఘటనలో బలయిన హిందువుల ఆత్మ శాంతి కోరుతూ..అమరులైన భారతీయులకు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమములో తుమ్మ రాజ్ కుమార్ బిజెపి నాయకులు సౌదరి మహేందర్, కామని రాజేంద్రప్రసాద్, వేగొలపూ శ్రీనివాస్ లంక శంకర్ ఎగొలపూ సదయ్య గౌడ్, కోట నాగేశ్వర్, కందునూరి కుమార్ ఎనగందుల సతీష్ వనజా భాగ్యలక్ష్మి యేల్ల మల్లేశం చిట్టవేని సదయ్య, రామస్వామి, బుర్ర సతీష్ కొల్లూరి సంతోష్ గుడ్ల వెంకటేష్ పల్లె తిరుపతి శంకరయ్య, పవన్, సంపత్, రాగవులు శేకర్ మాస్టర్ ఈశ్వర్ సాయి శివ బంద్ పిలుపు విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

## వేసవికాలంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు.అవగాహన సదస్సు




**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఏప్రిల్ 26** మందమర్రి ఏరియా కె.కె 5 గని ఉద్యోగులకు వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కేకే 5 గని మేనేజర్ శంభునాథ్ పాండే ఆధ్వర్యంలో.. అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో సింగరేణి వైద్యాధికారి డాక్టర్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ... ఉద్యోగులు ఎండలో ఎక్కువసేపు తిరిగ వద్దన్నారు.నీరు ఎక్కువ తీసుకోవాలని శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలని నిమ్మరసం పండ్ల రసాలు తాగాలని ఆహారపు అలవాట్లు మార్పులు చేసుకోవాలని ఎండలో వెళ్లేటప్పుడు తలకు టోపీ లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలి అని అన్నారు.వేపుడు పదార్థాలు తినవద్దని మద్యపానం మాంసం తగ్గించాలని ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులు మరియు బి.పీ ఉన్నవారు తగు జాగ్రత్తలు వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో.. కే.కే 5 ఇంక్లైన్ గని మేనేజర్ శంభునాథ్ పాండే, గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, ఏ.ఐ.టీ.యూ.సీ బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ కంది శ్రీనివాస్,రమేష్ గని సేఫ్టీ ఆఫీసర్, ఎం.కార్తీక్,సీనియర్ పర్సనల్ ఆఫీసర్, శ్రీమతి ఏ.రవళి మేనేజ్మెంట్ ట్రైని పర్సనల్ కేకే-5 ఇంక్లైన్, మరియు ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు

**ఎం పి డి ఓ వెంకట్ రాములు**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో భాగంగా మార్చాల గ్రామ పంచాయతీలో 65 మంది లబ్ధి దారుల తో కూడిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాను మండల ప్రభుత్వ ప్రత్యేక అధికారి వెంకట్ రాములు పంచాయతీ కార్యదర్శి రమేష్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పైన అవగాహన కల్పించడం జరిగింది అని లబ్ధి దారునికి ఖాళీ ఫ్లాట్ ఉండాలని అన్నారు. బేస్మెంట్ నిర్మాణానికి లక్ష రూపాయలు గోడలు కట్టుకుంటే లక్ష రూపాయలు స్లాబ్ వేసుకుంటే రెండు లక్షలు మొత్తం పూర్తి అయితే లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందని చెప్పడం జరిగింది. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు అదనముగా ఇంకో లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుంది అని ఎంపీడీవో వెంకట్ రాములు వివరించారు. ఈ కార్యక్రమంలో,మండల పర్య వే క్షకులు విజయ భాస్కర్,సీనియర్ సహాయకులు ఫిరోజ్ ఖాన్, ఎ.రాఘవేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పీల్డ్ అసిస్టెంట్ చంద్రయ్య,తది తరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలని వాల్ పోస్ట్ విడుదల

**బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు అల్లుడు కృష్ణ**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు అల్లుడు కృష్ణ ఆధ్వర్యంలో రజతోత్సవ సభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను విడుదల చేశారు, మండలంలోని గ్రామ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కార్యకర్తలు కెసిఆర్ అభిమానులు, ఉప్పల వెంకటేష్ అభిమాన నాయకులు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు.

## పోతే పల్లిలో బీఆర్ఎస్ సభ గోడ పత్రిక ఆవిష్కరణ

**బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొండల్ యాదవ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం పోతేపల్లి గ్రామంలో గ్రామ బిఆర్ఎస్ నాయకులతో కలిసి బీఆర్ఎస్ రజతోత్సవ సభ సిల్వర్ జూబ్లీ పోస్టర్లను మండల నాయకుడు కొండల్ యాదవ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 27న వరంగల్‌లోని ఎల్కతుర్తిలో జరిగే సభను అందరూ విజయవంతం చేయాలని కోరారు. గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీకి విశేష స్పందన ఉందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో, మండల నాయకుడు జంగిలి ఆనంద్ అశోక్,రవి ,శ్రీను వెంకటేష్ నారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో జాగ్రత్తగా ఉండాలి

**వైద్య విద్యార్థుల గృహ సందర్శన**



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** రామగుండం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రభుత్వ వైద్య కళాశాల 2023 బ్యాచ్ వైద్య విద్యార్థులు 150 మంది వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు సింగ్ ఆదేశానుసారము కుటుంబ దత్తత కార్యక్రమం ఫ్యామిలీ అడాప్షన్ ప్రోగ్రాం కమాన్ పూర్ యందు చేపట్టడం జరిగింది. వైద్య విద్యార్థులు దత్తత తీసుకున్న కుటుంబాల వివరాలను సేకరించారు, గ్రామ ప్రజలు వేసవిలో వడదెబ్బకు గురిగాకుండ ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, రాబోవు వర్షాకాలంలో వచ్చె మలేరియ డెంగు మొదలగు వ్యాదులు రాకుండ ఉడేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, వివరించడం, ప్రజలకు తగిన సలహాలు సూచనలతో పాటు ఏవైనా అనారోగ్య సమస్యలు ఉన్నట్లయితే, వైద్య విద్యార్థులను సంప్రదించిన తగిన సమయంలో స్పందించి వారి యొక్క చికిత్సను ప్రత్యేక వైద్య నిపుణులచే అందించగలమని, వైద్య విద్యార్థులు గృహ సందర్శన చేసినప్పుడు తెలియజేశారు. డాక్టర్ శ్రీదేవి డాక్టర్లు డా కావ్య రాసన్, డా అఖిల్, పి.రవీందర్ ఆరోగ్య పర్యవేక్షకులు టి.నాగరాజు, డాక్టర్. రవి సింగ్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సల్మా వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి సిమెంట్ బస్తాలు అందజేత

**ఉప్పల ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన బండగల శాంతమ్మ భర్త జంగయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడంతో స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొల వెంకటేష్ ని సంప్రదించగా స్పందించి బాధిత కుటుంబానికి ట్రస్టు ద్వారా ఇంటి పైకప్పు కోసం స్టీల్ సిమెంట్ బస్తాలు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, మండల కో ఆప్షన్ నెంబర్ ఇమ్రాన్, సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ చెవిటి విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ రమేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.


అగ్నిధార
http://www.agnidharanews.com

# ఏరియాలోని జనరల్ మేనేజర్లతో.. బొగ్గు ఉత్పత్తి పై వీడియో కాన్ఫరెన్స్

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఏప్రిల్ 26** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో.. డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్) (పిపి డబ్ల్యూ),పా, వెంకటేశ్వర్లు జీ.ఎం జి.దేవేందర్‌తో కలిసి అన్ని ఏరియాలలోని జనరల్ మేనేజర్ల తో బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువా తో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు.తదనంతరం మధ్యాహ్నం ఏరియాలోని కే.కే ఓ.సీ.పీ సందర్శించారు,వ్యూ పాయింట్ నుండి కే.కే ఓ.సీ పని ప్రదేశాలు పరిశీలించడంతో పాటు ఉత్పత్తి,ఉత్పాదకత పై సమీక్షించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సలహాలు,సూచనలు అందించారు. ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేసినప్పుడే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి మార్గం సులువుతుందని అన్నారు.అదేవిధంగా కే.కే ఓ.సీ.లో నిర్మిస్తున్న పి.ఓ.బి ప్లాంటును సందర్శించి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత మందమర్రి ఏరియాలోని అన్ని గనుల మేనేజర్లతో, మరియు అన్ని డిపార్ట్మెంట్ల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో.. బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జి.ఎం రఘు కుమార్, ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్,కే.కే గ్రూప్ ఏజెంట్ డీ.రాంబాబు, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఎం.డి.అబ్దుల్ ఖాదిర్,పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ కే.కే.ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, సివిల్ ఎస్.ఇ బి.రాము, ఫారెస్ట్ అధికారి రమణారెడ్డి, ఎన్విరాన్మెంటల్ అధికారి వెంకటరెడ్డి, ఎస్టేట్ అధికారిని శ్రీమతి నవనీత, మరియు అన్ని గనుల మేనేజర్లు,సేఫ్టీ ఆఫీసర్లు,సంక్షేమ అధికారులు, పాల్గొన్నారు.




# ఆసుపత్రిపై కేసు నమోదు





**ఆసుపత్రిలో తనిఖీలు చేపట్టిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి జిల్లాశనివారం పెద్దపల్లి** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి , జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గోదావరిఖనిలోని లక్ష్మీ నగర్ లో గల శ్రీమమత హాస్పిటల్ యందు తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో అల్ట్రాసోమ్ స్కాన్ మెషిన్ డాక్టర్ ఆర్ జె స్వాతి గైనకాలజిస్ట్ చాంబర్లో గుర్తించడం జరిగినది అని తెలిపారు. ఇస్కానింగ్ మిషన్ కు పి. సి .పి. ఎన్.డి.టి. యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ లేదు అన్నారు. మొదట స్కానింగ్ మిషన్ లేదని ఆసుపత్రి సిబ్బంది బుకాయించారు అని తెలిపారు. తనిఖీల్లో భాగంగా బాత్రూములు ఇతరత్రా రూములు చూపించారు, చివరికి గైనకాలజీ డాక్టర్ ఛాంబర్ లో స్కానింగ్ మిషన్ గుర్తించడం జరిగినది అన్నారు. అనంతరం ఎమ్మార్వో సిబ్బంది స్థానిక పోలీస్ శాఖ, సంయుక్తంగా పరిశీలించారు. రిజిస్ట్రేషన్ లేకుండా చట్ట విరుద్ధంగా 2023 సంవత్సరం నుండి నడుపుచున్నట్టుగా గుర్తించడం జరిగినది అని తెలిపారు. రిజిస్ట్రేషన్ లేకుండా స్కానింగ్ చేయడం లేదా స్కానింగ్ మిషన్ కలిగి ఉండడం పి.సి.పి.ఎన్ డి. టి. యాక్టును ఉల్లంగించడమేనని చట్ట ప్రకారం ఈ స్కానింగ్ మిషను సీజ్ చేసి సంబంధిత ఆసుపత్రి పై కేసు నమోదు చేసామన్నారు.

# తెలంగాణలో కె.సి.ఆర్ ప్రస్థానం ఒక చారిత్రాత్మక ఘట్టం

**బి.ఆర్.ఎస్ శ్రేణులకు,ప్రజలకు రజతోత్సవ శుభాకాంక్షలు**

**బి.ఆర్.ఎస్ ఈ సభతో రాజకీయ పెనుమార్పులకు నాంది పలుకుతుంది**

**సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి**



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** తెలంగాణ ప్రజలకు,బి.ఆర్.ఎస్ శ్రేణులకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.ఉప్పెనలా ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ 18 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి,ఆగ్రహం వెలిబుచ్చుతున్నారని కాంగ్రెస్ తిరోగమన చర్యల వల్ల అభివృద్ధి వెనకపడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ రోజు ప్రజలు మళ్ళీ కె.సి.ఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని వారి దిశ నిర్దేశం కోసం తెలంగాణ ప్రజలే కాక యావత్తు భారతదేశ ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. రజతోత్సవ సభకుతరలివస్తున్న ప్రజలకు,శ్రేణులకుఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి.కిరణ కుమార్.**



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ వారి సహకారంతో శనివారం జిల్లా కోర్టు భవనంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైందనీ వనపర్తి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి.కిరణ్ కుమార్ చెప్పారు. ఉదయం నుండే ప్రారంభమైన శిబిరం హైదరాబాద్ నుండి యశోద ఆసుపత్రి నుండి అన్ని విభాగాలవైద్యులు వచ్చారు. అన్ని విభాగాలకు చెందిన వైద్యులు శిబిరానికి వచ్చిన వారికి వైద్యం అందించారు. శిబిరానికి న్యాయవాదులు, న్యాయవాదుల కుటుంబానికి చెందిన సభ్యులు, జిల్లా న్యాయమూర్తులు పాల్గొని డాక్టర్లచే వైద్య పరీక్షలు చేయించు కున్నారు.జిల్లా కోర్టులో ఉండే ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, పోలీసుల వారి కుటుంబ సభ్యులు, ఇతర సభ్యులు కూడా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గుండె సంబంధిత, ఆర్థోపెడిక్, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, గ్యాస్ట్రోఎంటరాలజీ, క్యాన్సర్, న్యూరాలజీ, నెఫ్రాలజీ, కంటి స్క్రీనింగ్, డెంటల్, చెవి ముక్కు గొంతు, సంబంధించిన డాక్టర్లు ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్యం అందించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన ఈ శిబిరానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, కార్యవర్గ సభ్యుడు ఎండి నిరంజన్ బాబా, కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు దగ్గర ఉండి వైద్య శిబిరానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చూసి సహకారము అందించారు. ఫోటో రైట్ అప్:: శనివారం జిల్లా కోర్టు భవనంలో జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో వైద్యులచే ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటున్న జిల్లా ప్రిన్సిపల్ జడ్జ్ సునీత.

## రూ.2లక్షల 50 వేల ఎల్ఓసీ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**కృతజ్ఞతలు తెలియజేసిన కుటుంబ సభ్యులు**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :):**వనపర్తికి చెందిన బాధితురాలు హజీరాబేగం కు శనివారం వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి శనివారం హైదరాబాదులోని తన కార్యాలయంలో రూ. 2 లక్షల 50 వేల విలువగల ఎల్ఓసీ చెక్కును అందజేశారు. అనారోగ్యంతో బాధపడే తమకు మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత సరిపోవడంలేదని హజీరా బేగం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు విన్నవించడంతో అందుకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ప్రభుత్వం తరఫున వారికి రూ.2 లక్షల 50 వేల విలువగల ఎల్ఓసీ చెక్కును మంజూరు చేయించారు.తమ ఆర్థిక స్తోమతను దృష్టిలో ఉంచుకొని మెనుగైన వైద్యం చేయించుకునేందుకు ఎల్ఓసీని మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.బి

## ప్రతిభ కనబర్చిన వారిని ప్రోత్సహించాలి

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా** ఏరంగంలోనైనా ప్రతిభ ఉన్న వారిని ప్రోత్సహిస్తే వారు ఉన్నత శిఖరాలు చేరుకుంటారని నిరంజన్ రెడ్డిఅన్నారు ఇంటర్ సి. ఇ.సి ప్రథమ సంవత్సరంలో 500 మార్కులకు గాను 484 మార్కులు సాధించిన షేక్ నిషాద్ ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సన్మానించి ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించి వారికి అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో వాకిటి.శ్రీధర్,నందిమల్ల అశోక్ జహంగీర్ మంద.రాము,తోట.శ్రీను ఉన్నారు.

## వైద్య బృందానికి అభినందనలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, ఏప్రిల్ - 26:** పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో క్లిష్టమైన సర్జరీని విజయవంతంగా నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన ఒక మహిళకు ఆరు నెలల క్రితం సీజరియన్ జరిగిందని, అప్పటి నుండి ఆమె అప్పేండిక్స్ తో బాధ పడుతుందని, నిన్న ప్రైవేట్ ఆసుపత్రిలో ఫిజిషియన్ ను సంప్రదించగా ఇది అప్పేండిక్స్ అని చెప్పడము జరిగింది.ఈ క్రిటికల్ కండిషన్ లో ఆ మహిళ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ఏప్రిల్ 25న రావడం జరిగిందని, వెంటనే మహిళను చూసి అడ్మిట్ చేసుకొని ఏప్రిల్ 26న డా. సాయి ప్రసాద్, జనరల్ సర్జన్, డా. అమరసింహ రెడ్డి లాప్రోస్కోప్ సర్జన్ డా. కె.శ్రీధర్,సూపరింటెండెంట్, డా. స్వాతి, డా. భవాని కలిసి ఆ మహిళకు లాప్రోస్కోప్ సర్జరీ విజయవంతంగా చేశారని తెలిపారు. ఈ శస్త్ర చికిత్సను విజయవంతగా నిర్వహించిన డాక్టర్ల బృందాన్ని, ఆసుపత్రి సిబ్బందిని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని,అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## నీటి ఎద్దడి తలెత్తకుండా వాచ్డాగ్ కమిటీలు పనిచేయాలి

**సిద్దిపేట :** వాతావరణ మార్పులు, తరిగిపోతున్న నీటి వనరుల నేపథ్యంలో జిల్లాలో నీటి కొరత ఏర్పడకుండా జిల్లా స్థాయిలో వాచ్డాగ్ కమిటీలు పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ పేర్కొన్నారు. శనివారం ఐడి ఓసి లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ జిల్లా స్థాయి వాచ్డాగ్ కమిటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. నీటి వనరులు తరిగిపోతున్న నేపథ్యంలో జిల్లా ప్రజలకు నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా కమిటీ పనిచేయాలని సూచించారు. జిల్లాలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పై సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడానికి ముందుగానే 300 చదరపు మీటర్ల కంటే ఎక్కువ ప్లాట్ ఏరియా ఉన్న అన్ని భవనాలు రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ఆర్డబ్ల్యూహెచ్ఎస్, కలిగి ఉండాలని. అదేవిధంగా 10 వేల చదరపు మీటర్లు మరియు అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న భారీ భవనాలలో అలాగే 100 మరియు అంతకంటే ఎక్కువ యూనిట్లు ఉన్న గ్రూప్ హౌస్లకు వ్యర్థ జలాల రీసైక్లింగ్ ప్లాంట్లను కలిగి ఉండేలా చూడాలన్నారు.

అగ్నిధార

# ప్రతి రైతుకు భూభద్రత కల్పిస్తాం





**ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు.**
**మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు.**
**భూభారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**
**పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు.**

**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, ఏప్రిల్ -26:** శనివారం పెద్దపల్లి మండలంలోని రంగంపల్లి ఆర్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు.భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రవేశపెట్టిందని అన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూదార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. తెల్ల కాగితాలపై కొనుగోలు చేసిన సాధా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారంపై ధరణిలో అవకాశం లేనందున హై కోర్టు స్టే విధించిందని, పెండింగ్ సాధా బైనామా పరిష్కారం కోసం భూభారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డిఓ లకు బాధ్యతలు అందించిందని అన్నారు.చిన్న సన్న కారు రైతులు 2014 కంటే ముందు కొనుగోలు చేసిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు మాత్రమే సాధా బైనామా పట్టా లభిస్తుందని అన్నారు. గడిచిన 12 ఏళ్ళలో సాధా బైనామా భూముల అనుభవంలో ఉన్న వారికి మాత్రమే దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు.భూభారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ...గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు. 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూభారతి చట్టం ప్రవేశ పెట్టారని అన్నారు. భూ భారతి చట్టం ప్రవేశం పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గం లో రైతులు పండించిన సన్న ధాన్యం నేడు మంచిర్యాల ,ఆసిఫాబాద్ సిరిసిల్ల జిల్లాలకు కూడా తరలిస్తున్నామని అన్నారు. యాసంగి సీజన్‌లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్రజలకు ఇచ్చిన ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ కింద ఏకకాలంలో 20 వేల కోట్ల పైగా నిధులను విడుదల చేశామని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారమే 600 పిట్లకు లోబడి ఇండ్లు నిర్మించుకున్న వారిని 4 విడతలు గా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని అన్నారు.600 పిట్లకు మించి ఇండ్ల నిర్మాణం చేపడితే ప్రభుత్వం ఎలాంటి నిధులు మంజూరు చేయాలని అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ, గురుకుల పాఠశాలల్లో డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అందిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లను విడతల వారీగా ప్రతి గ్రామంలో ఇండ్లు నిర్మించుకునేలా మంజూరు పత్రాలు అందిస్తామని అన్నారు. మొదటి విడత లోనే ప్రభుత్వం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని, దశలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల అందిస్తామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పేదలకు కార్పొరేట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని అన్నారు. అర్హత గల వారందరికీ గతం కంటే అధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ రాజకీయాలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లు బేసిమెంట్ పూర్తి చేసుకున్న నిమ్మనపల్లి గ్రామానికి చెందిన లబ్ది దారుడు తూముల శ్రీనివాస్ కు ప్రభుత్వం విడుదల చేసిన 1 లక్ష రూపాయల చెక్కును లబ్ధిదారునికి అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్,తహసిల్దార్ రాజయ్య రైతులు ప్రజాప్రతినిధులు వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పక్కా ప్లాన్

## అసంతృప్తి వర్గాలను దగ్గరకు తీస్తున్న దళపతి



**వరంగల్ :** బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు కౌంట్ డౌన్ మొదలైంది. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 24 ఏళ్లు పూర్తి చేసుకుని, 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో ఈనెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో పెద్ద ఎత్తున రజతోత్సవాలను నిర్వహిస్తోంది. 10 లక్షల జన సమీకరణతో కనీవినీ ఎరుగని రీతిలో సిల్వర్ జూబ్లీ భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు స్పీడప్ చేస్తున్నారు బీఆర్ఎస్ నేతలు.దీంతో అంతా వరంగల్ సభవైపే ఆసక్తిగా చూస్తోంటే..గులాబీ బాస్ కేసీఆర్ మాత్రం మాత్రం మరో కోణంలో ఆలోచిస్తున్నారట. 27న జరిగే బహిరంగ సభ సందర్భంగా కాస్త డిఫరెంట్ గా ప్లాన్ చేశారట గులాబీ పార్టీ నేతలు. అధికార కాంగ్రెస్ పార్టీని డిఫెన్స్ లో పడేసేలా ఎవ్వరూ ఊహించని సరికొత్త వ్యూహాన్ని రచించారని తెలుస్తోంది.అధికార కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తిగా ఉన్న నేతలపై బీఆర్ఎస్ నేతలు దృష్టి సారించారట. ఈనెల 27న పార్టీ రజతోత్సవ సభలో ఆయా కాంగ్రెస్ నేతలను కారు ఎక్కించేయాలని భావించారని తెలుస్తోంది. తమ ఎమ్మెల్యేలు పార్టీ మారిన పది నియోజకవర్గాల్లో పాత కాంగ్రెస్ నాయకులు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారనే విషయాన్ని గుర్తించిన బీఆర్ఎస్..వారితో కొద్ది రోజులుగా సంప్రదింపులు జరుపుతున్నారట.తమను సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పిలిచి మాట్లాడలేదని, బీఆర్ఎస్ లో గెలిచి కాంగ్రెస్ లోకి వచ్చిన ఎమ్మెల్యేలతో తమకు ఎదురవుతున్న ఇబ్బందులను పట్టించుకోవడం లేదనే అసహనంతో రగిలిపోతున్నారట ఆ 10 నియోజకవర్గాల కాంగ్రెస్ నేతలు. సరిగ్గా ఇక్కడే ప్రతిపక్ష బీఆర్ఎస్ చాలా వ్యూహాత్మకంగా అడుగులు వేసిందన్న చర్చ జరుగుతోంది. అలాంటి అసంతృప్త నేతలను కారెక్కిస్తే అధికార పార్టీకి బిగ్ షాకే ఇచ్చినట్టు ఉంటుందన్నది గులాబీ పార్టీ పెద్దల ఆలోచనగా తెలుస్తోందిగులాబీ పార్టీలోని ఓ కీలక నేత కాంగ్రెస్ అసంతృప్త నాయకులతో రాయబారం నెరిపినట్లు తెలుస్తోంది. పార్టీ ఫిరాయించి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయిని, అప్పుడు మీకే టిక్కెట్లు ఇస్తామని హామీ ఇచ్చారట. అంతే కాకుండా వచ్చే సాధారణ ఎన్నికల్లో కూడా టికెట్స్ మీకేనని గ్యారంటీ కూడా ఇచ్చి వారిని కారెక్కించేందుకు ఒప్పించే ప్రయత్నం చేశారట. ఈనెల 27న ఎల్కతుర్తి రజతోత్సవ సభలో ఆ పది నియోజకవర్గాల్లో కనీసం ఏడెనిమిది నియోజకవర్గాల ముఖ్య నేతలకు పార్టీ అధినేత కేసీఆర్ చేత గులాబీ కండువాలు కప్పించాలి అని బీఆర్ఎస్ ప్లాన్ చేసిందని సమాచారం. అయితే ప్రతిపక్ష బీఆర్ఎస్ పన్నిన రాజకీయ వ్యూహాన్ని ఇంటెలిజెన్స్ వర్గాలు పసిగట్టినట్లు తెలుస్తోంది.కొన్ని రోజులుగా అధికార కాంగ్రెస్ అసంతృప్తి నేతలతో బీఆర్ఎస్ నేతలు రహస్యంగా సంప్రదింపులు జరపడం, పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నించడంపై కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలను అలర్ట్ చేశారట. దీంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ కాంగ్రెస్ ముఖ్య నేతలు ఏమాత్రం ఆలస్యం చేయకుండా రంగంలోకి దిగారన్న టాక్ విన్పిస్తోంది. పార్టీ ఫిరాయింపులు జరిగిన ఆ పది నియోజకవర్గాల్లోని అసంతృప్త నేతలను బుజ్జగించేందుకు ప్రయత్నాలను మొదలుపెట్టినట్లు తెలుస్తోంది.బీఆర్ఎస్ లో గెలిచి కాంగ్రెస్ లోకి వెళ్లిన ఆ 10 మంది ఎమ్మెల్యేలను గులాబీ పార్టీ లోకి మళ్లీ రానిచ్చేది లేదంటున్న అక్కడి కాంగ్రెస్ నేతలపై ఆకర్ష్ అస్త్రం వేస్తోంది . మరి గులాబీ అస్త్రానికి ఆ నేతలు చిక్కుతారా .. కారెక్కుతార అన్నది ఇప్పుడు ఆసక్తి రేపుతోంది .. లేదంటే కాంగ్రెస్ బుజ్జగింపులకు తలొగ్గుతారా..ఈ నెల 27న ఓరుగల్లు వేదికగా ఏం జరగబోతుందో చూడాలి మరి.

## నిరుపేదలకు అండగా సమతా ఫౌండేషన్

**అనారోగ్య బాధితునికి 11 వేల రూపాయలు ఆర్థిక సహాయం**



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** నిరుపేదల కు సమత ఫౌండేషన్ అండగా నిలుస్తోంది. పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్ న్యూ పోరట్పల్లికి చెందిన ఆత్రం ఆంజనేయులు (28) గత రెండు నెలలుగా ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో హాస్పటల్ తీసుకెళ్లేందుకు డబ్బులు లేక ఇంటి వద్దనే ఉన్నారు. భార్య నిండు గర్భిణి అనారోగ్యంతో బాధపడుతూ భర్త ప్రాణాలు కాపాడుకునేందుకు దాతలు సహాయం కోరింది. సోయం జనార్ధన్ ద్వారా విషయం తెలుసుకున్న సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు మార్షల్ దుర్గం ప్రమీల నగేష్ లు తమ ఎన్టిపిసి కమిటీ సభ్యులతో కలిసి ఆంజనేయులు ను శనివారం రోజు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ఆంజనేయులు అనారోగ్యానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అధర్యపడవద్దని సమతా ఫౌండేషన్ ద్వారా అండగా ఉంటామని భరోసా నింపుతూ దాతల సహకారంతో సేకరించిన 11 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అడగ్గానే మానవత్వంతో స్పందించి సహాయం అందించిన ప్రతి దాతకి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఇంకా మానవతావాదులు ముందుకు వచ్చి ఆంజనేయులు ఆరోగ్య ఖర్చులకు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమతా ఫౌండేషన్ సభ్యులు దుర్గం నరసయ్య, ముడిమడుగుల సురేష్, చందనగిరి శివప్రసాద్, జిమ్మిడి శాంతి కుమార్, బాధితుడి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## రికార్డు స్థాయిలో లిక్కర్ సేల్స్

**హైదరాబాద్ :** వేసవికాలం రాగానే చాలామంది చల్లదనం కోరుకుంటూ ఉంటారు. ఈ క్రమంలో శరీరంలోని ఉష్ణోగ్రతను తగ్గించుకోవడానికి చల్లని పానీయాలను సేవిస్తూ ఉంటారు. అయితే కొందరు సాధారణ కూల్డ్రింక్స్ కు బదులు బీర్లను తాగాలని ఇష్టపడతారు. దీంతో వేసవి కాలంలో బీర్ల అమ్మకాలు విపరీతంగా పెరిగిపోతూ ఉంటాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం కొన్ని నెలల కింద బీర్ల ధరలను పెంచింది. అయినా కూడా ధరలను లెక్కచేయకుండా బీర్ల అమ్మకాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఇటీవల వీటి అమ్మకాలు రెట్టింపు స్థాయిలో ఉందని నివేదికలు తెలుపుతున్నాయి. మండే ఎండలతోనే చాలామంది చల్లదనం కోసం ఎక్కువగా బీర్లను ఆశ్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఇంతకీ బీర్ల అమ్మకాలు ఎలా ఉన్నాయంటే?తెలంగాణలో ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 3 లక్షల బీర్ల కేసులు అమౌంట్ అవుతున్నట్లు తెలుస్తోంది. సాధారణ రోజులతో పోలిస్తే ఇవి రెట్టింపు అమ్మకాలు అని వ్యాపార వర్గాలు తెలుపుతున్నాయి. ఎండలు మండిపోవడంతోనే చాలామంది బీర్లు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారని అంటున్నారు. బీర్ల కంటే లిక్కర్ ధరలు తక్కువ గా ఉన్న.. ఎక్కువ శాతం బీర్లను మాత్రమే కొనుగోలు చేస్తున్నారని అంటున్నారు. మరోవైపు శుభకార్యాలకు సమయం ఆసన్నం కావడంతో చాలామంది మద్యం కొనుగోలు చేసే సమయంలో బీర్లను మాత్రమే కొనుగోలు చేస్తున్నారని అంటున్నారు. ఈ తరుణంలో బీర్ల ఉత్పత్తికి డిమాండ్ పెరిగిపోతుందిఅయితే కేవలం వైన్స్ షాపుల ద్వారా మాత్రమే కాకుండా రెస్టారెంట్లు, బార్ల ద్వారా కూడా బీర్ల అ మ్మకాలే ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు. దీంతో ఎక్సైజ్ శాఖకు విపరీతమైన ఆదాయం వస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే వేసవికాలంలో నిర్ణయించుకున్న లక్ష్యానికి చేరుతున్నట్లు ఎక్సైజ్ శాఖ భావిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 5.48 కోట్ల కేసుల బీర్లు అమ్ముడుపోయాయి. అయితే ఈ ఏడాది సమ్మర్ లో మాత్రమే కోటిన్నర బీర్ల అమ్మకాలు చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో ఐ ఎం ఎల్ లిక్కర్ కేసులు కూడా 4 కోట్ల కేసులు పెంచాలని అనుకుంటున్నారు. అయితే లిక్కర్ కంటే బీర్ల అమ్మకాలే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది.గత మార్చి 22వ తేదీన ఒక్కరోజే దాదాపు 4 లక్షల కేసుల బీర్లు అమ్ములు పోయాయి. ఆ తర్వాత రోజు నుంచి యావరేజ్ గా ప్రతిరోజు మూడు లక్షల కేసులు అమ్ముడుపోతున్నాయి. ఇక ఏదైనా సెలవులు వస్తే ఈ సేల్స్ మరింత స్థాయిలో పెరుగుతున్నాయి. ఇలాగే సేల్స్ పెంచుకుంటూ పోతే ఈ రెండు నెలల్లోనే టార్గెట్ ను రీచ్ అయ్యి అవకాశం ఉందని ఎక్సైజ్ శాఖ పేర్కొంటుంది. అయితే త్వరలో లిక్కర్ ధరలు పెంచే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఇప్పటికే బీర్ల ధరలను పెంచింది. అయినా ధరలను లెక్కచేయకుండా బీర్లను ఎక్కువగా సేవిస్తూ ఉన్నారు. ఎండాకాలం కావడంతో పాటు ఉష్ణోగ్రత తీవ్రంగా పెరగడంతో చల్లదనం కోసం ఎక్కువగా బీర్లని కొనుగోలు చేస్తున్నారు.

## ఎరుపెక్కుతున్న కర్రెగుట్టలు

**వరంగల్ :** నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌కు భద్రతా బలగాలు శ్రీకారం చుట్టాయి. దీంతో తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టలు ఎరుపెక్కుతున్నాయి. ఛత్తీస్‌గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా.. తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లాల్లో విస్తరించి ఉన్న అడవుల్లోకి సాయుధ బలగాలు దూసుకెళ్తున్నాయి. తారసపడుతున్న మావోయిస్టులపై విరుచుకుపడుతున్నాయి. దీనికి సంబంధించిన ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి.కర్రెగుట్టల్లో భద్రతా బలగాలు దాదాపు 100 పైగా ఐఈడీలను నిర్వీర్యం చేసినట్లు తెలుస్తోంది. కర్రెగుట్టలను జల్లెడ పడుతున్న బలగాలకు అత్యవసర సామగ్రి, ఆహార పదార్థాలను వెంకటాపురం నుంచి హెలికాప్టర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు.నడిపల్లి, పూజారికాంకేర్, నంబిలో ప్రధానంగా కాల్పులు జరుగుతున్నాయి. ఊసూరు, రాంపురం, భీమంరంపాడు, కస్తూరిపాడు, చినవుట్లపల్లి, పెదవుట్లపల్లి, గుంజపర్తి, గల్గం, ఎలిమిడి, చెలిమెల, డోలీ, పామునూరు తదితర గ్రామాల్లో ఐఈడీ శబ్దాలు, కాల్పుల మోతతో అక్కడి జనం వణికిపోతున్నారు.ఎండ తీవ్రతకు భద్రతా బలగాలు వడదెబ్బ బారినపడుతున్నాయి. కూంబింగ్‌లో అస్వస్థతకు గురైన సుమారు 15 మందిని వెంకటాపురం చేర్చారు. మావోయిస్టు పార్టీ మిలిటరీ విభాగం పీఎల్‌జీఏ లక్ష్యంగానే పోలీసు బలగాలు బచావో కర్రెగుట్టలు ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి..తెలంగాణలోని ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం మండలాలతోపాటు ఛత్తీస్‌గఢ్ వైపు బీజాపూర్ జిల్లా ఊసూరు బ్లాక్ సరిహద్దులుగా సుమారు 90 కిలోమీటర్ల పొడవున ఈ కొండలు విస్తరించి ఉన్నాయి. సముద్ర మట్టానికి సుమారు 9 వేల అడుగుల ఎత్తులో ఉన్నాయి..దాదాపు 10 నుంచి 15 కిలోమీటర్ల మేర విస్తీర్ణం ఉండటంతో.. కొన్నేళ్లుగా మావోయిస్టులు స్థావరంగా మార్చుకున్నారు. దాదాపు వెయ్యి మంది పీఎల్‌జీఏ సభ్యులు ఇక్కడే ఉన్నట్లు నిఘావర్గాల అనుమానిస్తున్నాయి.కేంద్ర కమిటీ అగ్రనాయకులు హిడ్మా, దేవ, వికాస్, దామోదర్ వంటి వారు ఈ గుట్టల్లోనే ఉన్నట్లు భద్రతా బలగాలు భావిస్తున్నాయి. దీంతో సుమారు 3 వేల మంది బలగాలు ఈ ఆపరేషన్‌లో నిమగ్నమైనట్లు సమాచారంకొందరు గుట్టల్లో కూంబింగ్ నిర్వహిస్తున్నారు. మరికొందరు ఊసూరు బ్లాక్‌తోపాటు ఇటు వాజేడు, వెంకటాపురం వైపు మకాం వేసినట్లు తెలుస్తోంది. అటువైపు ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో వేల సంఖ్యలో బలగాలు తిష్ఠ వేసి ఉన్న నేపథ్యంలో.. మావోయిస్టులు తెలంగాణ వైపు గుట్టలు దిగక తప్పదన్న అంచనాతో మాటు వేసినట్లు తెలుస్తోంది.మావోయిస్టు పార్టీలో పీఎల్‌జీఏనే మిలిటరీ ఆపరేషన్లు నిర్వహిస్తోంది. 1999 డిసెంబరు 2న ఉమ్మడి కరీంనగర్ జిల్లా మల్హర్ మండలం కొయ్యూరు ఎన్‌కౌంటర్‌లో పీపుల్స్‌వార్ కేంద్ర కమిటీ సభ్యులు నల్లా ఆదిరెడ్డి, ఎర్రంరెడ్డి సంతోష్‌రెడ్డి, శీలం నరేశ్ మృతిచెందారు. ఆ తరువాత పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ(పీజీఏ) ఏర్పాటైంది.సీపీఐ-పీపుల్స్‌వార్‌తో మావోయిస్టు కమ్యూనిస్ట్ సెంటర్ ఆఫ్ ఇండియా2004 సెప్టెంబరు 21న విలీనమై.. సీపీఐ-మావోయిస్టుగా అవతరించింది. ఈ క్రమంలో మిలిటరీ విభాగం పీఎల్‌జీఏగా అవతరించింది..పార్టీలోని సెంట్రల్ మిలిటరీ కమిషన్(సీఎంసీ)కి కోరుట్లకు చెందిన దేవ్‌జీ నేతృత్వం వహిస్తున్నారు. కానీ.. మోస్ట్ వాంటెడ్ హిడ్మా ఆధ్వర్యంలోని మొదటి ప్లటూన్ కీలకంగా ఉంది.

ఆదివారం 27 ఏప్రిల్ 2025

అగ్నిధార



# ఆసక్తికరంగా 'యముడు' కొత్త పోస్టర్

ప్రస్తుతం మైథలాజికల్ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాలు సాధిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జగన్నాథ పిక్చర్స్ బ్యానర్‌పై జగదీష్ ఆమంచి హీరోగా, దర్శకుడిగా వ్యవహరిస్తూ నిర్మిస్తోన్న చిత్రం 'యముడు'. ఈ చిత్రానికి 'ధర్మో రక్షతి రక్షితః' ఉపశీర్షిక. శ్రావణి శెట్టి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీ నుంచి తాజాగా ఓ సరికొత్త పోస్టర్ విడుదలైంది. గతంలో విడుదలైన 'యముడు' టైటిల్ పోస్టర్, దీపావళి సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్లు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా విడుదలైన ఈ కొత్త పోస్టర్ మరింత శక్తివంతంగా, ఆకర్షణీయంగా ఉంది. జగదీష్ యముడి రూపంలో భయంకరంగా కనిపిస్తూ ప్రేక్షకులను ఉలిక్కిపడేలా చేశారు. వెనుక ఉన్న మహిషాకారం, యముడి చేతిలోని సంకెళ్లు వంటి విజువల్స్ గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి. హీరోయిన్‌ను యమపాశంతో బంధించిన దృశ్యం, యముడి ఆహార్యంలో జగదీష్ కనిపించిన తీరు రోమాలు నిక్కబొడిచేలా ఉన్నాయి. ఈ చిత్రం షూటింగ్ పూర్తిచేసుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. త్వరలోనే రిలీజ్ డేట్‌ను చిత్ర యూనిట్ ప్రకటించనుంది.



# రామ్ చరణ్ మైనపు విగ్రహం లాంచ్‌కి టైమ్ ఫిక్స్

చిరంజీవి తనయుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఒక్కో మెట్టు ఎక్కుతూ గ్లోబల్ స్టార్‌గా మారాడు. ఆర్ఆర్ఆర్ సినిమాతో రామ్ చరణ్ క్రేజ్ మరింతగా పెరిగింది. ఇప్పుడు బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది అనే సినిమా చేస్తున్నాడు చెర్రీ. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర బడా విజయం సాధించడం ఖాయం అని అంటున్నారు. ఇందుకు కారణం ఇటీవల పెద్ది గ్లింప్స్ రిలీజ్ కాగా, ఈ టీజర్ మూవీపై భారీ అంచనాలు పెంచింది. గ్లింప్స్ లో ప్రతి షాట్ కూడా అభిమానుల మనసులని ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సినిమా రామ్ చరణ్ కెరీర్‌లోనే బెస్ట్ మూవీ కావడం ఖాయం అని అంటున్నారు. ఇక ఇదిలా ఉంటే గ్లోబల్ స్టార్‌గా మారిన రామ్ చరణ్ మైనపు విగ్రహాన్ని మేడం టుస్సాడ్స్ మ్యూజియంలో ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మే 9న లండన్‌లోని మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో చరణ్ మైనపు విగ్రహాన్ని లాంఛ్ చేయనున్నారు. ఆ తర్వాత ఆ విగ్రహాన్ని శాశ్వతంగా సింగపూర్ టుస్సాడ్స్ మ్యూజియంకు తరలిస్తారు. రామ్ చరణ్‌కి ఈ అరుదైన గౌరవం దక్కడం పట్ల ఫ్యాన్స్‌తో పాటు సినీ ప్రియులు కూడా తెగ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా రామ్ చరణ్‌తో పాటు ఆయన పెట్ డాగ్ రైమ్‌లకు సంబంధించిన కొలతలు, ఫోటోలు, వీడియోలు తీసుకుని ఈ మైనపు బొమ్మను శరవేగంగా తయారు చేశారు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీకి సంబంధించి సూపర్ స్టార్ మహేష్ బాబు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, రెబల్ స్టార్ ప్రభాస్ విగ్రహాలను టుస్సాడ్స్‌లో ఏర్పాటు చేశారు. ఇప్పుడు మెగా హీరో రామ్ చరణ్ కూడా ఈ జాబితాలో చేరుతుండడం అందరిని ఆనందింపజేస్తుంది. ప్రస్తుతం రామ్ చరణ్ పెద్ది అనే సినిమాతో బిజీగా ఉన్నాడు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతుండగా, ఇందులో హీరోయిన్ జాన్వీ కపూర్ నటిస్తున్నారు. కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, మీర్జాపూర్ ఫేం దివ్యేందు, సీనియర్ నటుడు జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు

# తొలి పారితోషికం రూ.2,500.. చేతికి వచ్చినట్లే వచ్చి చివరకు..



తొలి సంపాదన ఎవరికైనా ప్రత్యేకమే.. చాలామంది మొదటి జీతంతో అమ్మానాన్నకు ఏదైనా గిఫ్ట్ ఇస్తుంటారు. లేదంటే వారికోసమే ఏదైనా వస్తువు, దుస్తులు కొనుక్కుంటారు. అదీ కాదంటే భద్రంగా దాచిపెట్టుకుంటారు. తాజాగా హీరో నాని తన తొలి సంపాదన గురించి ఆసక్తికర విషయాల్ని చెప్పుకొచ్చాడు. నాని మాట్లాడుతూ.. నా మొదటి జీతం రూ.2,500. క్లాప్ అసిస్టెంట్‌గా పని చేసినందుకుగానూ రెండున్నర వేలు ఇచ్చేవారు. కాకపోతే అది డబ్బు రూపంలో కాకుండా చెక్ ఇచ్చారు. అయితే ఆ నిర్మాణ సంస్థ ఏదో కారణాల వల్ల వేరే బ్యాంకుకు మారిపోయింది. అప్పటికే అందరూ చెక్‌లో రాసిన మొత్తాన్ని బ్యాంకులో వేసుకున్నారు. నేను మాత్రం చెక్ చూపించుకుంటూ తిరిగాను. 20 రోజుల తర్వాత డబ్బులు డ్రా చేద్దామంటే చెక్ బౌన్స్ అయింది. తర్వాత వెళ్లి అడగడం ఇష్టం లేక దాన్నలాగే దాచుకున్నాను. ఆ డబ్బులు నాకు రాకపోయినా మంచి జ్ఞాపకంగా ఉండిపోయింది.

**తొలి పారితోషికం..**

రెండో సినిమా అల్లరి బుల్లోడుకు (అసిస్టెంట్ డైరెక్టర్‌గా) మొదటి నెల రూ.4000 పారితోషికం ఇచ్చారు. చెక్ మాత్రం వద్దని చెప్తే వంద రూపాయల నోట్లు ఇచ్చారు. ఆ నోట్ల కట్టను జేబులో పెట్టుకుని నేనే హైదరాబాద్ కింగ్ అన్నట్లుగా తిరిగాను. నా ఫ్రెండ్స్‌ను బయటకు తీసుకెళ్లాను. దానితోపాటు తర్వాతి మూడు నెలల జీతం దాచిపెట్టి అమ్మానాన్నకు ఉంగరాలు చేయించాను అని చెప్పుకొచ్చాడు.

**అసిస్టెంట్ డైరెక్టర్‌గా ప్రయాణం**

నాని.. అసిస్టెంట్ డైరెక్టర్‌గా తన కెరీర్ మొదలుపెట్టాడు. రాధా గోపాలం, అల్లరి బుల్లోడు, అస్త్రం, ఢీ చిత్రాలకు సహాయ దర్శకుడిగా పని చేశాడు. అష్టా చమ్మా సినిమాతో హీరోగా మారాడు. స్నేమితుడా, భీమిలి కబడ్డీ జట్టు, అలా మొదలైంది, పిల్ల జమీందార్, ఈగ, ఎటో వెళ్లిపోయింది మనసు, ఎవడే సుబ్రహ్మణ్యం, భలే భలే మగాడివోయ్, జెంటిల్‌మన్, మజ్ను, నేను లోకల్, నిన్ను కోరి, జెర్సీ, శ్యామ్ సింగరాయ్, దసరా, హాయ్ నాన్న.. ఇలా అనేక సినిమాలు చేశాడు.

**నెక్ట్స్ ఏంటి?**

చివరగా సరిపోదా శనివారం సినిమాతో అలరించాడు. ప్రస్తుతం హిట్ 3 మూవీ చేస్తున్నాడు. శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ సినిమా మే 1న విడుదల కానుంది. ఈ మూవీలో కేజీఎఫ్ బ్యూటీ శ్రీనిధి శెట్టి కథానాయికగా యాక్ట్ చేసింది. మరోవైపు నాని.. దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో ద ప్యారడైజ్ సినిమా చేస్తున్నాడు.

# వైలెట్ శారీలో అందాలతో హొయలు పోతున్న అనసూయ్య భరధ్వాజ్



# శివనామ స్మరణతో మోత మోగిపోతున్న టాలీవుడ్.. మేకర్స్‌కి కలిసొచ్చేనా..!




టాలీవుడ్ స్థాయి పెరిగింది. వైవిధ్యమైన చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. డిఫరెంట్ కంటెంట్‌ని ప్రేక్షకులు ఆదరిస్తున్న నేపథ్యంలో మేకర్స్ కూడా కొత్త దనాన్ని ప్రేక్షకుల ముందుకు తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే దేవుళ్లపై టాలీవుడ్‌లో చాలా సినిమాలు రూపొందాయి. ముఖ్యంగా శివుడికి సంబంధించిన చిత్రాలు ఎన్నో తెరకెక్కడమే కాకుండా మంచి విజయాలు సాధించాయి. అయితే ట్రెండ్‌కి తగ్గట్టుగా శివయ్యపై సినిమాలు చేస్తున్నారు. ఇటీవలే తమన్నా నటించిన ఓదెల2 చిత్రం శివయ్య ప్రధానంగా రూపొందిన చిత్రమే. అలానే - శివం భజే శివుడు కీలకంగా రూపొందింది. ఈ రెండు ఈ మధ్య కాలంలో రిలీజ్ అయి మంచి ఫలితాలు సాధించాయి. తాజాగా పాన్ ఇండియాలో శివ నామస్మరణ మోగించేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. మంచు విష్ణు ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న కన్నప్ప ప్రాజెక్ట్ మంచు ఫ్యామిలీకే డ్రీమ్ ప్రాజెక్ట్ కాగా, ఇది శివుని భక్తుడు కన్నప్ప కథ ఆధారంగా తెరకెక్కింది. గత కొద్ది రోజులుగా ఈ మూవీ తెగ వార్తలలో నిలుస్తుంది. అందుకు కారణం ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్ లాల్, మోహన్ బాబు, మధు ప్రీతి ముకుందన్ లాంటి స్టార్లు కీలక పాత్రలు పోషించడమే. జూన్‌లో ఈ మూవీ విడుదలకి సిద్ధం కాగా, దీనిపై అందరిలో భారీ అంచనాలే ఉన్నాయి. సీజీ పనులు ఆలస్యమవుతోన్న నేపథ్యంలో చిత్ర రిలీజ్ కాస్త వాయిదా వేసి జూన్ 27న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. నందమూరి నటసింహ బాలకృష్ణ నటిస్తోన్న అఖండ2 చిత్రం కూడా శివుని నేపథ్యంలో రూపొందుతుంతుంది. బాలయ్య ప్రధాన పాత్రలో బోయపాటి శ్రీను ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో బాలయ్య అఘోరిపాత్రలో విశ్వరూపం చూపించబోతున్నారు. ప్రత్యేకంగా కుంభమేళా కూడా కలిసి రావడంతో, అక్కడ సన్నివేశాలు సినిమాకు హైలైట్ గా ఉంటాయని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తుంది. అఘోరి పాత్రలో బాలయ్య నట విశ్వరూపం చూపించడం ఖాయం. మరోవైపు సుధీర్ బాబు హీరోగా నటించిన జటాధర కూడా శివుడి కాన్సెప్ట్ ని ఆధారంగానే రూపొందింది. సాయి శ్రీనివాస్ నటిస్తోన్న %-%హైంధవ, అరవింద్ కృష్ణ నటిస్తోన్న ఎ మాస్టర్ పీస్ శివుడి కథ ఆధారంగా తెరకెక్కిస్తున్నట్లు సమాచారం.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com